కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల
శనివారం 23, సెప్టెంబర్ 2023 16 పేజీలు

## ఓటరు దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేయాలి



2లో...

### షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు జరిగే

# అవకాశం?



అక్టోబర్ 3న రాష్ట్రానికి కేంద్ర ఎన్నికల సంఘం

3 రోజుల పాటు వరుస సమావేశాలు

ప్రచారం మరింత ముమ్మరం చేయనున్న రాజకీయ పక్షాలు

2వపేజీలో...

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** జమిలీ ఎన్నికలు జరుగుతాయని చేసిన ప్రచారం వాస్తవదూరమనేది ప్రస్తుత రాజకీయ పరిస్థితలును చూస్తే అర్థమవుతుంది. షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు జరుగుతాయని కొద్ది రోజులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బిజెపి సమావేశాల్లో పాత్రికేయుల సమావేశాల్లో స్పష్టం చేశారు. జమిలీ ఎన్నికల ప్రస్తావన బిజెపి జాతీయ అధిష్టానం తీసుకొచ్చినప్పటికీ ప్రస్తుత పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. కేంద్ర ఎన్నికల సంఘం అక్టోబర్ 3న రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో షెడ్యూల్ ప్రకారమే రాష్ట్ర శాసనసభ ఎన్నికలు జరుగుతాయని రాజకీయ పక్షాల్లో చర్చనీయాంశమైంది. ప్రచారం ముమ్మరం చేస్తామని ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేస్తామని స్పష్టం చేశారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అమలు సాధ్యపడదన్నారు.

## శాంతియుత వాతావరణంలో పండుగలను నిర్వహించుకోవాలి

సర్వమతాలను గౌరవించుకున్నప్పుడే సమున్నత అభివృద్ధి సాధ్యం

మొహరం ముస్లింతో పాటు హిందువులు కూడా కలిసి నిర్వహించుకుంటారు

27న గణేష్ నిమజ్జనం, 29న మిలాదున్ నభీ పండుగలు

రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగర్, ప్రభాతవార్త:** జిల్లాలో నిర్వహించుకోనున్న గణేష్ నిమజ్జనం, మిలాదున్ నభి పండుగలను సర్వ మతాల సమ్మిళితంతో శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో గణేష్ నిమజ్జనం, మిలాదున్ నభీ పండుగల ఏర్పాట్లపై ఏర్పాటు చేసిన పీస్ కమిటీ సమావేశంలో మంత్రి గంగుల కమలాకర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ .. అందరి సహకారంతో ఈ నెల 27న నిర్వహించనున్న గణేష్ నిమజ్జనాన్ని, 29న జరుపనున్న మిలాదున్ నభి పండుగలను విజయవంతం చేయడంలో సమిష్టిగా కృషి చేయాలని మంత్రి కోరారు. 2లో...

## సింగరేణిలో ఆగిన ఎన్నికల నగారా

- రిజర్వ్‌లో హైకోర్టు తీర్పు - 27న తుది నిర్ణయం.. అదే రోజు ఎన్నికల షెడ్యూల్

- ఈ వారం రోజుల ఆగాలని అన్ని కార్మిక సంఘాల నిర్ణయం 2లో..



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ సంస్థలో అనుకున్న విధంగా ఎన్నికల నగారా మోగలేదు. ఈ నెల 22వ తేదీన కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాలని గత సమావేశంలో ఎన్నికల అధికారి సమక్షంలో నిర్ణయం తీసుకోగా, ఈ సమావేశంలో ఈలోగా సింగరేణి యాజమాన్యం ప్రస్తుత పరిస్థితులలో ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కాదని కోర్టును ఆశ్రయించారు.

## పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రభుత్వ కార్యక్రమాల అమలు, ఓటరు నమోదు కార్యక్రమాలపై తహశీల్దార్‌లతో రివ్యూ నిర్వహించిన కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక కార్యచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. 2లో..



# షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు జరిగే అవకాశం

మొదటి పేజి తురువాయి..

జనగణన నియోజకవర్గాల పునర్విభజన పూర్తి కాకముందే 33 శాతం మహిళా రిజర్వేషన్ చట్టసభల్లో ఎలా సాధ్యపడుతుందని ఉత్తమ్ ప్రశ్నించారు. 2026 తరువాతే ఈ బిల్లు అమలు జరగనున్నట్లు పేర్కొంటున్నారు. రాజకీయ పరిస్థితులు గమనిస్తుంటే జమిలీ ఎన్నికలు జరిగే అవకాశాలు కనుచూపు మేరలో కనిపించడం లేదు. ఎన్నికల ప్రచార వేడి పెరగనుంది. వారం రోజుల్లో సెంట్రల్ కాంగ్రెస్ సెంట్రల్ ఎన్నికల కమిటీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల పేర్లు ప్రకటించనుంది. ఈ మేరకు కమిటీ సభ్యుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి టికెట్ల ఖరారుపై స్పష్టత ఇచ్చారు. బిజెపి కూడా వారం రోజుల్లో పోటీ చేసే అభ్యర్థుల పేర్ల వివరాలను ప్రకించనుంది. ఈ నేపథ్యంలో షెడ్యూల్ ప్రకారం ఎన్నికల నిర్వహణలో భాగంగా అక్టోబర్ 3న కేంద్ర ఎన్నికల సంఘం సభ్యులు రాష్ట్రానికి రానున్నారు. వరుసగా మూడు రోజుల పాటు సమావేశాలు నిర్వహిస్తారు. అక్టోబర్ 5 తరువాత రాష్ట్ర శాసనసభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు రాజకీయ పక్షాలు భావిస్తున్నాయి. ఎన్నికలు ఆలస్యమవుతాయని అధికార బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నప్పటికీ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. ఇప్పటికీ రాష్ట్ర బిజెపి, కాంగ్రెస్ నాయకులు మాత్రం షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరుగుతాయని స్పష్టం చేస్తున్నారు. రాష్ట్రానికి వచ్చే కేంద్ర ఎన్నికల సంఘం సభ్యులు అధికారులు, రాజకీయ పక్షాల నాయకులతో సమావేశాలు నిర్వహించనున్నారు. కలెక్టర్లు, ఎస్పిలు దర్యాప్తు సంస్థలతో సమావేశాలు ఏర్పాటు చేయనున్నారు. చత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, రాజస్తాన్, మిజోరం, రాష్ట్రాల్లో కేంద్ర ఎన్నికల సంఘ బృందం పర్యటన ముగిసింది. తెలంగాణ రాష్ట్రంలో అక్టోబర్ 3 నుంచి 5 వరకు పర్యటిస్తారు. అనంతరం ఎప్పుడైన నోటిఫికేషన్ రావచ్చని అంటున్నారు. 2018 శాసనసభ ఎన్నికల షెడ్యూల్‌ను అక్టోబర్ 6న ప్రకటించారు. డిసెంబర్ 7న రాష్ట్రంలోని 119 శాసనసభ స్థానాలకు పోలింగ్ జరిగింది. డిసెంబర్ 11న ఫలితాలు ప్రకటించారు. జరగబోయే ఎన్నికలు ఎన్ని దశల్లో నిర్వహిస్తారనేది నోటిఫికేషన్ విడుదల తర్వాతే స్పష్టత రానుంది. జిల్లా స్థాయిల్లో అధికారులు మాత్రం ఓటర్ల నమోదు, ఈవిఎం పనితీరు, చెక్కు ఓటర్లు, కొత్త ఓటర్ల నమోదు తదితర కార్యక్రమాలు బిజీబిజీగా ఉన్నారు. ఈ నెల 19న కొత్త ఓటర్ల నమోదు దరఖాస్తు స్వీకరణ ముగిసింది. గ్రామాల్లో విచారణ జరిపి 18 సంవత్సరాలు నిండిన వారందరికీ ఓటు హక్కు అవకాశం కల్పిస్తారు. అక్టోబర్ 4న తుది ఓటర్ల జాబితా విడుదల చేయనున్నారు. గత కొద్ది రోజులుగా కలెక్టర్లు, ఆర్డీఒలు, తహశీల్దార్లు, సిబ్బంది ఓటర్ల నమోదు, మార్పులు , చేర్పులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, ఓటర్ల తుదిజాబితా రూపొందించడం తదితర పనుల్లో మునిగి తేలుతున్నారు. అక్టోబర్ 4న తుది జాబితా విడుదలకు చర్యలు తీసుకుంటున్నారు. ఇదిలా ఉండగా కేంద్ర ఎన్నికల కమిషనర్ల బృందం అక్టోబర్ 3న రాష్ట్ర పర్యటనకు వచ్చి జాతీయ, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పక్షాలతో సమావేశమై అభిప్రాయ సేకరణ చేస్తుంది. ఎన్నికల్లో ధనం, మద్యం, ఇతర ప్రలోభాలు అక్రమాల నిర్మూలనకై తీసుకోవాల్సిన చర్యలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దర్యాప్తు సంస్థలతో చర్చించి సూచనలు, సలహాలు ఇవ్వనున్నారు. అక్టోబర్ 4న రాష్ట్రంలోని ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పిలు, పోలీసు కమిషనర్లతో సమావేశమై క్షేత్రస్థాయిలో ఎన్నికల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించనున్నారు. అక్టోబర్ 5న స్వీప్ కార్యక్రమ అమలు తీరుతెన్నులను సిఈసి బృందం పరిశీలించనుంది. ఓటర్లలో చైతన్యం కల్పించేందుకు జిల్లా కేంద్రాల్లో స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. దివ్యాంగులు, యువ ఓటర్లతో వారు మాట్లాడుతారు. రాష్ట్ర ప్రచారకర్తలైన సినీరంగ క్రీడా సెలబ్రెటీలతో సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో పరిపాలన, పోలీసుశాఖ ఉన్నతాధికారులతో సమావేశమై ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్యలపై తగిన సూచనలు, సలహాలు ఇవ్వనున్నారు. ఇక ఎన్నికల ప్రచార హోరును రాజకీయ పార్టీలు ముమ్మరం చేయనున్నాయి. టికెట్ల కోసం దరఖాస్తులు చేసుకున్న ఆశావాహులు ఖరారుకై ఎదురుచూస్తున్నారు. ప్రకటించగానే ప్రచారం ముమ్మరం చేయనున్నారు.

# పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలి

మొదటి పేజి తురువాయి..



శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ అదనపు కలెక్టర్‌లు జె.అరుణశ్రీ, శ్యాంప్రసాద్ లాల్‌తో కలిసి ప్రజావాణి దరఖాస్తులు, ధరణి, గృహలక్ష్మి, ఓటర్ జాబితా సవరణ దరఖాస్తులు, మీ సేవా తదితర అంశాలపై తహశీల్దార్‌లతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణలో భాగంగా వచ్చిన అభ్యంతరాలు, నూతన ఓటరు నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, సెప్టెంబర్ 25లోగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో అవసరమైన వసతులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. సెప్టెంబర్ చివరి నాటికి ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 58కి సంబంధించి అర్హులందరికీ పట్టాల పంపిణీ పూర్తి కావాలని కలెక్టర్ అన్నారు. ప్రజావాణి కింద వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ధరణిలో నమోదయ్యే ఫిర్యాదులు సత్వర పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు మధు మోహన్, హనుమ నాయక్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ ఈ విభాగం సూపరింటెండెంట్ పుష్పలత, తహశీల్దార్‌లు, తదితరులున్నారు.

# ఓటరు దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేయాలి

మొదటి పేజి తురువాయి..

**- పామ్ 7 దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలి**

**- ఓటరు నిష్పత్తి తక్కువగా ఉన్న పోలింగ్ బూత్‌లను ఆర్‌డిఓలు స్వయంగా తనిఖీ చేయాలి**

**- దరణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి**

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**- తహసీల్దార్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**

**సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** ఆప్‌లైన్‌లో వచ్చిన ఓటరు దరఖాస్తులను ఆన్‌లైన్ చేసే ప్రక్రియను త్వరిగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యానాయక్‌తో కలిసి అన్ని మండలాల తహసీల్దార్‌లతో ఓటరు దరఖాస్తుల ఆన్‌లైన్, దరణి, మీసేవా దరఖాస్తులు, రెండు పడక గదుల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పామ్ 6, పామ్ 7 దరఖాస్తుల పెండింగ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని, సుమోటోగా స్వీకరించి ఏ వ్యక్తి ఓటును డిలీట్, షిప్టింగ్ చేయవద్దని నోటీస్ అందించి గడువు పూర్తయిన తరువాత మాత్రమే తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. పురుష, స్త్రీ ఓటరు నిష్పత్తి పెంచేలా చూడాలని ఓటరు నిష్పత్తి తక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాలను సంబందిత ఆర్‌డిఓలు క్షేత్ర స్థాయిలో స్వయంగా పరిశీలించి యాక్షన్ తీసుకోవాలని సూచించారు. తహసీల్దార్‌లు తమ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాద్యాయుల నుంచి గతంలో పదవ తరగతి పాస్ అయిన విద్యార్థుల రిపోర్ట్ తీసుకుని వారి చేత పామ్ 6 దరఖాస్తు చేయించాలని ఆదేశించారు. పటిష్ట, ఆరోగ్యకరమైన ఓటరు జాబితా తయారీకి తహసీల్దార్‌లు కృషి చేయలన్నారు. పెండింగ్‌లో ఉన్న దరణి దరఖాస్తులను వెంటనే క్లియర్ చేయాలని తహసీల్దార్‌లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బోయినపల్లి మండలానికి సంబందించి ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉండడం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఈ దరఖాస్తులను పరిష్కరించాలని సంబందిత తహసీల్దార్‌ను హెచ్చరించారు. మీ సేవా దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచకుండ ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ముస్తాబాద్ మండలం గూడెం, తంగళపల్లి మండల కేంద్రం, జిల్లెల్ల గ్రామాల్లో డబుల్ బెడ్ రూం లబ్దిదారులను ఎంపిక చేయాలని తహసీల్దార్‌లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్‌డిఓలు పవన్ కుమార్, మదుసూదన్, బి గంగయ్య, పంచాయితీ రాజ్ ఈఈ సూర్యప్రకాష్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పిబి శ్రీనివాస చారి, సెస్ ఎండి సూర్యచందన్ రావు, జిల్లా సహకార శాఖ అధికారి బుద్ద నాయుడు, ఎస్సీ కార్పోరేషన్ ఈడి వినోద్ కుమార్, జిల్లా విద్యాదికారి రమేష్, సహాయ లేబర్ ఆపీసర్ రఫీ, అదనపు డిఆర్‌డిఓ మదన్ మోహన్, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాంరెడ్డి, పర్యవేక్షకులు శ్రీకాంత్, రమేష్, సిరిసిల్ల, వేములవాడ తహసీల్దార్‌లు షరీప్ మోహినుద్దిన్, మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# శాంతియుత వాతావరణంలో పండుగలను నిర్వహించుకోవాలి

మొదటి పేజి తురువాయి..





ఇప్పటి వరకు జిల్లాలో ఎటువంటి ఘర్షణలు జరగలేదని, అన్ని మతాలను సమానంగా గౌరవించుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలో అంగరంగ వైభవంగా అధ్యాధ్మికతకు అద్దంపట్టేలా నిర్వహిస్తున్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో ముస్లింలు పాల్గొని షర్బత్, స్వీట్లను పంచారని, అదేవిధంగా మిలాదున్ నభీలో హిందువులు షర్బత్‌లను పంచారని, ఇప్పటికి గ్రామాలలో జరిగే మొహరం పండుగను ముస్లింలతో సమానంగా హిందువుల కూడా నిర్వహించుకుంటారని, చుట్టరికాలను కూడా కలుసుకుని జీవిస్తారని, సర్వమతాలను గౌరవించుకున్నప్పుడే సమున్నత అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఎక్కడ కూడా శాంతి భద్రతలకు విఘాతం కలగలేదని, హైద్రాబాద్‌లో మిలాదున్ నభీ పండుగను పోస్టుపోన్ చేసుకున్నారని, అందుకు వారందరికి ప్రభుత్వం పక్షాన కృతజ్ఞతాభినందనలను మంత్రి తెలిపారు. బైబిల్, ఖురాన్, భగవద్గీత వంటి పవిత్ర గ్రంధాలలో ఎక్కడ మతాలను కించపరుస్తున్నట్లు చెప్పలేదని, తన మతాన్ని తాను గౌరవించుకుంటూ ఎదుటి వారి మతాన్ని గౌరవించినప్పుడే సమసమాజ స్థాపన జరుగుతుందని, ఎక్కడైతే శాంతి భద్రతలు బాగుంటాయో అక్కడ అభివృద్ధి ఆచరణ సాధ్యమవుతుందని తెలిపారు. గతంలో జిల్లాలో డెంగ్యూ, జ్వరాలతో అతలాకుతలమై, త్రాగునీటి కోసం కొట్లాడే స్థితులుండే కరీంనగర్ జిల్లా హైద్రాబాద్ తరువాత అభివృద్ధి చెందిన నగరంగా ప్రగతి స్థానంలో నిలిచిందన్నారు. వర్షాలు పడి వరదలతో కొన్ని నగరాలు మునిగిపోతుంటే కరీంనగర్ జిల్లాలో మాత్రం ఎటువంటి సమస్యలు తలెత్తలేదని, చారిత్రాత్మక చరిత్రను కలిగిన ఈ గొప్ప నగరాన్ని భవిష్యత్ తరాలకు కానుకగా అందించాలని తెలిపారు. అల్లకల్లోలాలు ఉన్న చోట అభివృద్ధి సాధ్యపడదని, తెలంగాణలో శాంతియుత వాతావరణం నెలకొనడంతో అమెరికా వంటి దేశాలలో ఉండే గూగుల్, అమెజాన్ వంటి సంస్థలు హైద్రాబాద్‌కు వస్తున్నాయని అన్నారు. వినాయక నిమజ్జనం నాడు అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, మెడికల్ క్యాంపులు ఏర్పాటు, సానిటేషన్ పనుల నిర్వహిణ తదితర పనులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల నిర్వహకులు ఇబ్బందులు పడకుండా విద్యుత్ చార్జీలను చెల్లిస్తానని తెలిపారు. జిల్లా కలెక్టర్ డా.బి.గోపి మాట్లాడుతూ .. జిల్లాలో వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లను చేయడం జరుగుతుందని, నిమజ్జనానికి వచ్చే విగ్రహాల ప్రకారం పర్యవేక్షించడానికి నోడల్ అధికారులను కూడా నియమించడం జరిగిందని తెలిపారు. 29న నిర్వహించే మిలాదున్ నభి పండుగకు ప్రభుత్వ పరంగా సహకారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీ సుబ్బారాయుడు, జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, నగర మేయర్ వై.సునీల్‌రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీకిరణ్, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్న అనిల్, ఎంపీపీలు శ్రీలత, లక్ష్మయ్యలు ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఆగిన ఎన్నికల నగారా

మొదటి పేజి తురువాయి..

సింగరేణి విస్తరించి ఉన్న ఆరు జిల్లాలలో కూడా ఉన్నతాధికారులు కూడా అసెంబ్లీ ఎన్నికలు సమీపంలో ఉన్న కారణంగా అసెంబ్లీ ఎన్నికలు జరిగాకనే సింగరేణి సంస్థలో ఎన్నికల నిర్వహణ సాధ్యం అవుతుందని అధికారులు లేఖలు కూడా రాశారని, సింగరేణి యాజమాన్యం కోర్టుకు మొర పెట్టుకున్నారు. దరిమిలా శుక్రవారం అన్ని కార్మిక సంఘాల ప్రతినిధులతో చర్చించి, న్యాయమూర్తి తీర్పును రిజర్వ్ చేశారు. సమావేశంకు హాజరైన కార్మిక సంఘాలు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాలని ఎన్నికల అధికారిపై ఒత్తిడి తెచ్చారు. యాజమాన్యం ప్రతిపాదనల మేరకు ఈ నెల 27వ తేదీ బుధవారం సమావేశం ఏర్పాటు చేసి ఆ సమావేశంలో ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాలని సమావేశానికి హాజరైన పదిహేను కార్మిక సంఘాల ప్రతినిధులు సింగరేణి యాజమాన్యం, డిప్యూటీ లేబర్ కమీషనర్ (సె) సింగరేణి ఎన్నికల అధికారి శ్రీనివాసన్ సంయుక్తంగా నిర్వహించారు.



# ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే అన్ని వర్గాలను అభివృద్ధి చేస్తా..

### -బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు



**కోనరావుపేట,ప్రభాతవార్త**

వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించి, ఒక్కసారి అసెంబ్లీకి పంపిస్తే అన్ని వర్గాల వారిని అభివృద్ధి చేస్తానని వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. శుక్రవారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో గౌడ కులస్తుల ఆత్మీ సమ్మేళనం పాల్గొన్నారు. గౌడ సంఘం ప్రతిష్టించి వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత బిడ్డగా మీ ముందు వచ్చాననీ, ఒక్క సారి అవకాశం ఇచ్చి, వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తే, ఈ ప్రాంత అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తానని అన్నారు. మల్కపేట గ్రామాభివృద్ధి ఎలా జరిగిందో అంతకంటే ఎక్కువగా ధర్మారం గ్రామాన్ని మరింతా అభివృద్ధి చేస్తామన్నారు. సీఎం కేసీఆర్‌ను మూడో సారి ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. కులవృత్తుల వారికి ప్రభుత్వం ప్రొత్సహిస్తుందనీ, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం పాటు పడుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలన్నదే సీఎం కేసీఆర్ ధ్యేయమన్నారు. కలిసికట్టుగా పని చేసి, రానున్న ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు రాఘవరెడ్డి, నాగుల రాజు, తాళ్లపల్లి శ్రీకాంత్, పర్శరాములు, గౌడ కులస్తులు, మహిళలు, యువకులు ఉన్నారు.

# సంఘ అభివృద్ధికై అందరూ పాటుపడాలి

### - సింగిల్ విండో అధ్యక్షులు విజయ్ భాస్కర్ రెడ్డి

**వీణవంక, ప్రభాత వార్త:**

సంఘం అభివృద్ధికై అందరూ పాడుపడాలని, డి గ్రేడ్ లో ఉన్న సొసైటిని ఏ గ్రేడ్ కి తీసుకువచ్చిన ఘనత మాదే అని సింగిల్ విండో అధ్యక్షులు విజయ్ భాస్కర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులు, పాలకవర్గం సహాయ సహకారాలతో సొసైటిని లాభాల్లో నడిపిస్తున్నట్లు, ఎలాంటి ధాన్యం కటింగ్ లేకుండా రైతుల వద్ద ధాన్యాన్ని నేరుగా కొంటూ వారికి డబ్బులను అందిస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే సొసైటికి సొంత భవానానికి వీణవంక మండల కేంద్రంలో రూ. 4 లక్షల 80 వేలతో ఆరు గుంటల స్థలాన్ని కొనుగోలు చేసినట్లు, త్వరలోనే సొంత బిల్డింగ్ కట్టుకుంటామని తెలిపారు. అలాగే కోర్కల్ గ్రామంలో పెట్రోల్ బంక్ నిర్మాణం కోసం 30 గుంటల భూమిని విక్రయించామని, ఏమైనా కంపెనీలు వచ్చినట్లయితే వెంటనే పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. మరో 20 ఎకరాల స్థలం సేకరించి మరో రూ. 100 కోట్లు ప్రభుత్వ నిధులతో రైస్ మిల్లు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించ నున్నామని, ఈ విషయంపై మాజీ ఎంపి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ తో చర్చించినట్లు తెలిపారు. అలాగే సుమారు 680 మందికి రుణాలు సొసైటి ద్వారా అందించగా 389 మందికి రుణమాఫీ అయినట్లు పేర్కొన్నారు. త్వరలో మరో 299 మందికి రుణాలు మాఫీ అవుతాయని పేర్కొన్నారు.

**-రాజమల్లు సేవలు మరువలేనివి**

పిఏసిఎస్‌లో సిబ్బందిగా పనిచేసిన మ్యాకల రాజమల్లు సేవలు మరువలేనివని విజయ్ భాస్కర్ రెడ్డి అన్నారు. సొసైటిలో పనిచేస్తున్న మ్యాకల రాజమల్లు ఇటీవల రిటైర్డ్ కాగా ఆయనకు శుక్రవారం సన్మాన సభ ఏర్పాటు చేసి రాజమల్లు - యాదమ్మ దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సీఈవో చందుపట్ల ప్రకాష్ రెడ్డి, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు నాగిడి సంజీవ రెడ్డి, రెడ్డిపల్లి ఎంపిటిసి ఒడ్డేపల్లి లక్ష్మి భూమయ్య, సర్పంచులు పోతుల నర్సయ్య, బండారి ముత్తయ్య, గంగాడి సౌజన్య తిరుపతి రెడ్డి, మర్రి లక్ష్మి స్వామి యాదవ్, పాలకవర్గ సభ్యులు చెక్కబండి శ్రీనివాస్ రెడ్డి, గూటం సమ్మిరెడ్డి, రాములు, గెల్లు మల్లయ్య, శ్యాం సుందర్ రెడ్డి, తిరుమల్, నాయకులు చింతల శ్యాం సుందర్ రెడ్డి, సాహెబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# తేలుకుంట గ్రామంలో వైద్య శిబిరం

**జూలపల్లి,ప్రభాతవార్త :**



ప్రజలు వ్యాధుల బారిన పడకుండా వైద్యశిబిరం ఏర్పాటు,ఈ మేరకు శుక్రవారం రోజున తేలుకుంట గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జూలపల్లి మండల వైద్యాధికారి సంపత్‌రెడ్డి రోగులను పరీక్షించి వైద్యసేవలు అందించారు. వైద్య శిబిరాన్ని సందర్శించిన సర్పంచ్ సొల్లు పద్మ-శ్యామ్ ఆ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని లేకుంటే దోమలు విజృంభించి విషజ్వరాలు వ్యాపిస్తాయని ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాలరావు,ఉపసర్పంచ్ చొప్పరి నర్సింగమ్,ఏఎన్ఎంలు,వైద్య సిబ్బంది,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు తుమ్మల వర్గం నేతల రాజీనామాలు

**ఖమ్మం, ప్రభాతవార్త :**

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌పార్టీలో చేరగా అదే బాటలో ఆయన అనుచరలు కాంగ్రెస్ బాట పట్టారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన తుమ్మల ముఖ్య అనుచరులు శుక్రవారం సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని శ్రీ సిటీలో జరిగిన తుమ్మల అనుచరుల ప్రత్యేక సమావేశంలో బీఆర్ఎస్‌కు రాజీనామాలు చేస్తున్నట్లు ప్రకటించారు.

# మహిళ మెడలో నుండి గొలుసు చోరీ

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**

ఒంటరి వస్తున్న మహిళ మెడలో నుండి గుర్తు తెలియని వ్యక్తి మహిళను అటకాయించి ఆమె మెడలో నుండి బంగారు గొలుసును దొంగతనం చేసిన సంఘనట ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాళ్ళోకి వెళితే...డబ్బా గ్రామానికి చెందిన బొడ్డు మమత ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో తన పనులు ముగించుకుని సాయంత్రం ఎస్సారెస్పి కాలువ వెంబడి డబ్బాకు వస్తున్న క్రమంలో ఎదురుగా వెళ్తున్న గుర్తు తెలియని వ్యక్తి మమతను అడ్డుకుని కత్తి చూపించి మెడలో ఉన్న బంగారు గొలుసు తీసుకెళ్ళాడు. కాగా బంగారు గొలుసు దాదాపు తులంనర పైనే ఉంటుందని బాధితురాలు వాపోయారు. దీంతో పోలీసులు అప్రమత్తమై గాలింపు చర్యలు చేపట్టారు.

# గణనాదుడికి రూ.15లక్షల కరెన్సీ,బంగారం, వెండి,ముత్యాలు, పగడాలతో అలంకరణ

**కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:**



కరీంనగర్‌లోనే విద్యానగర్‌లో ప్యారిస్ స్ట్రీట్‌లో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద శుక్రవారం కోట సతీష్ కుమార్ ఆధ్వర్యంలో రూ.15 లక్షల కరెన్సీతో బంగారం, వెండి, ముత్యాలు, పగడాలతో అలంకరణ చేశారు. పూజల అనంతరం ప్రసాద వితరణ చేశారు. శనివారం కరెన్సీ నోట్ల ప్రత్యేక అలంకరణ, కుంకుమ పూజలు కాలనీ మహిళల చేత జరపబడునని, ఆదివారం ఉదయం పుష్పాలంకరణ గణేష్ పూజలు చేసి, మధ్యాహ్నం 2 గంటలకు అన్నదాన కార్యక్రమం, రాత్రి దాండియా కార్యక్రమం, ప్రసాద వితరణ జరపడును అని ప్యారిస్ స్ట్రీట్ కమిటీ సభ్యులు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## డెంగీతో ఐకెపి వివోఏ మృతి

**ఓదెల, ప్రభాత వార్త:**



ఓదెల మండల కేంద్రంలోని ఓదెల గ్రామంలో శుక్రవారం ఉదయం ఐకెపిలో పనిచేస్తున్న గ్రామ సంఘం సహయకురాలు ఈర్ల రాజకుమారి (38) శుక్రవారం డెంగీ బారిన పడి గాంధీ ఆసుపత్రిలో తుది శ్వాస విడిచారు. మృతురాలికి ఇద్దరు కుమారులు కలరు. ఈ విషయం తెలిసిన మండలంలోని వివోఏ లు, ఏపిఎం లత మంగేశ్వరి, సిసిలు శ్రీనివాస్, మల్లయ్య, కొమురయ్య, విజయ, భవాని, పవన్ కుమార్ సంతాపాన్ని తెలిపారు. రాజకుమారి మరణంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు విషాదంలో మునిగిపోయారు.

## నాలుగు గ్రామాల్లో వైద్య శిబిరాలు

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



ప్రజలు వ్యాధుల బారిన పడకుండా గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు వైద్యులు తెలిపారు. శుక్రవారం నర్సాపూర్ బురహాన్‌మియాపేట,ముప్పిరితోట,నారాయణపల్లె గ్రామాల్లో మెడికల్ క్యాంపు నిర్వహించి 235 మందికి వైద్యపరీక్షలు నిర్వహించిగ 22 మందికి జ్వరాలు ఉన్నాయని ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే దోమలు వృద్ధి చెంది విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది ఎఎన్ఎం లు ఆశాలు,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత చేప పిల్లల పంపిణీ అడ్డుకున్న ముదిరాజులు

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



తెలంగాణ ప్రభుత్వం ముదిరాజ్ కులస్థులలను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది.అధికారులు చేపల కాంట్రాక్టర్లు ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం ఉచిత చేపపిల్లలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది. అధికారులు చేపల కాంట్రాక్టర్లు కుమ్మక్కై నాణ్యతలేని చేపపిల్లలను పంపిణీ చేస్తున్నారని శుక్రవారం మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్థులు చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని అడ్డుకోవడంతో కంగుతిన్నారు. చేపపిల్లలు నాణ్యత లేకపోవడం వల్ల దిగుబడి రాక ముదిరాజ్ కులస్థులు ఆర్థికంగా నష్టపోతున్నారని కాంట్రాక్టర్లతో కుమ్మక్కైన అధికారులను గుర్తించి చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ కులస్థులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా డైరెక్టర్ సబ్బు మల్లయ్య,ఐలవేణి వీరస్వామి,రాయనవేని శ్రీనివాస్,సబ్బు శ్రీధర్,యాదగిరి రవి,మొండయ్య, కనకయ్య, తూడి పోశాలు,తిరుపతిలతో పాటు ముదిరాజ్ కులస్థులు పాల్గొన్నారు.

# చిరుతపులి పిల్ల సంచారం..

**-రెండు పిల్లలకు జన్మనిచ్చిన చిరుత**

**-ఒక పిల్లను తీసుకోని వెళ్లిన చిరుత**

**-అటవీ అధికారుల సంరక్షణలో చిరుత పిల్ల**

**-అక్కడే ఉండి చిరుతకు అప్పగించేలా అధికారుల చర్యలు**

**-ఆసక్తిగా చూస్తున్న జనం**

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట గ్రామ శివారు అటవీ ప్రాంతంలో చిరుతపులి పిల్ల సంచారం. చిరుతపులి పిల్లను చూసేందుకు తరలివచ్చిన జనం. దానితో కొంత మంది సెల్ఫీలు సైతం తీసుకున్నారు. మండల కేంద్రం నుంచి శివంగాలపల్లి గ్రామానికి వెళ్లె దారి పక్కన ఉన్న డంపింగ్ యార్డ్ సమీపంలో ఉన్న అటవీ ప్రాంతంలో చిరుతపులి రెండు పిల్లలకు జన్మనిచ్చింది. శుక్రవారం తెల్లవారుజామున ఒక్క పిల్లను చిరుతపులి తీసుకోని వెళ్లుతుండగా, పొలం పనుల కోసం వెళ్లిన రైతు చూసి, గ్రామస్తులకు సమాచారం అందించారు. అప్పటికే ఒక చిరుత పిల్లను అక్కడే వదలి ఒక పిల్లను తీసుకవెళ్లింది. దీంతో సమాచారం తెలుసుకున్న అటవీ అధికారులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అప్పటికే చలికి వణికి పోతున్న చిరుతపులి పిల్లను సంరక్షించి, దానికి పాలు తాగించి, అదే ప్రాంతంలో పిల్లను వదిలిపెట్టారు. సిరిసిల్ల రేంజీ ఆఫీసర్ శ్రీనివాస్‌రావు, సెక్షన్ ఆఫీసర్ బాపురాజులు అక్కడి నుంచి జనాన్ని వెళ్లగొట్టి, తిరిగి చిరుతపులి అక్కడికి వచ్చేలా జనం అలికిడి లేకుండా చేశారు. అంతేకాకుండా చిరుతపులి వెళ్లిన ప్రాంతానికి సైతం జనం ఎవ్వరూ ఉండకుండా చర్యలు తీసుకుంటున్నారు. తల్లి చిరుతపులి వచ్చి ఉన్న పిల్లను సైతం తీసుకవెళ్లుతుందనీ ఎఫ్ ఆర్వో శ్రీనివాస్‌రావు చెబు తున్నారు. రాత్రంతా చిరుత పులి వచ్చి పిల్లను తీసుక వెళ్లె వరకు ఇక్కడే పర్యవేక్షి స్తామని, ఒక వేళ చిరుత పులి రాని పక్షంలో కరీం నగర్‌కు తరలిస్తామన్నారు. ఇప్పటికే ఈ అటవీ ప్రాంతంలో ఆరు చిరుతపులులు ఉండగా, మరో రెండు చిరుతపులి పిల్లలు రావడంతో వాటి సంఖ్య ఎనిమిదికి చేరినట్లు అటవీ అధికారులు అంచనా వేస్తున్నారు. ఏది ఏమైనా చిరుత పులి పిల్ల కనిపించడంతో మండలవ్యాప్తంగా సంచలనం రేపింది.

## కవిత పోరాటంతోనే మహిళా రిజర్వేషన్ బిల్లు

**-కేసీఆర్, కేటీఆర్, కవిత చిత్రపటాలకు పాలాభిషేకం**

కోరుట్ల, ప్రభాతవార్త



నిజామాబాద్ మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ కవిత పోరాటంతోనే మహిళా రిజర్వేషన్ బిల్లు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిందని మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కేంద్ర కేబినేట్ ఆమోదం తెలిపి, పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడం పట్ల హర్షం చేస్తూ స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవితల చిత్రపటాలకు బీఆర్‌ఎస్ పార్టీ మహిళా ప్రజాప్రతినిధులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్సీ కవిత, బీఆర్‌ఎస్ ప్రభుత్వం చొరువతోనే బిల్లుకు మోక్షం లభించిందని, ఈ బిల్లు చట్ట సభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్‌లు అమలు అవుతాయని, మహిళలకు సమాన హక్కులు కల్పించేందుకు బీఆర్‌ఎస్ అలుపెరగని పోరాటం చేసిందన్నారు. రెండు దశాబ్ధాలకు పైగా పెండింగ్‌లో ఉన్న బిల్లు ప్రవేశపెట్టడం ఆనందంగా ఉంని, మహిళా బిల్లు కేబినేట్ ఆమోదం పొందడం దేశానికే గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చీటి స్వరూప, మార్కెట్ మాజీ చైర్మెన్ గుడ్ల లక్ష్మీ, కౌన్సిలర్ బలిజ పద్మ, బట్టు రాధిక, యాటం పద్మ, కోఆప్షన్ సభ్యురాలు కళ్యాణి, మహిళా సంఘాల నాయకురాళ్లు పాల్గొన్నారు.

## బాయమ్మపల్లిలో ఘనంగా కుంకుమ పూజ

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని బాయమ్మపల్లి గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తాంజనేయ స్వామి ఆలయం వద్ద శివ గణేష్ మండపం వద్ద శుక్రవారం కుంకుమ పూజ, గౌరీ పూజ, లక్ష్మి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, ఆర్బిఎస్ మండల కో ఆర్డినేటర్ కావేటి రాజు యాదవ్‌లు మాట్లాడుతూ.... రాష్ట్రంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, పంటలు బాగా పండాలని, రైతులు ఇంకా అభివృద్ధి చెందాలని, అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవుణ్ణి కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తెలుసును కొమురయ్య యాదవ్, మాజీ సర్పంచ్ పడాల రాజు, కావేటి రాజు యాదవ్, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, పడాల నరేష్, దొబిల మల్లయ్య, ఆలేటి సంపత్ రెడ్డి, తోట రమేష్, సుధాకర్, కావేటి కుమారస్వామి యాదవ్, సంజీవ్, సాగర్, లింగయ్య, కొమురయ్య, 116 మంది మహిళలు పాల్గొని విజయవంతం చేశారు.

## ఆశాల డిమాండ్లను పరిష్కరించాలి

**-ఈ నెల 25నుండి నిరవధిక సమ్మె**

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ఆశావర్కర్ల డిమాండ్లను పరిష్కరించాలని ఈ నెల 25నుండి నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు ఆశావర్కర్ల అసోసియేషన్ అధ్యక్షురాలు పద్మ అన్నారు. ఈ నెల 25 నుండి చేపట్టే నిరవధిక సమ్మెకు సహకరించాలని కోరుతూ తహశీల్దార్ కిషన్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇస్తున్న పారితోషికాలను రూ. 18వేల పెంచి, ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలన్నారు. పీఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యం, ఉద్యోగభద్రత కల్పించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం రూ. 5లక్షలు, రిటైర్మెంట బెనిఫిట్స్ రూ. 5లక్షలు, సంక్షేమ పథకాలన్నింటినీ వర్తింపజేయాలన్నారు. ఎఎన్ఎం, జీఎన్ఎం పోస్టుల్లో ఆశాలకు ప్రమోషన్ సౌకర్యం కల్పించి, వెయిటేజ్ మార్కులు నిర్ణయం చేయాలన్నారు. వీటితో పాటూ తమకు దక్కాల్సిన న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు మమత, రాధిక, సంజీవరాణి, రాజేశ్వరి, కావేరి, గంగాభవాని, మమత, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.


## డిమాండ్లను తీర్చాలంటూ నిరాహార దీక్ష

కోరుట్ల, ప్రభాతవార్త



అంగన్‌వాడీ న్యాయబద్ధమైన డిమాండ్లను తీర్చాలని కోరుతూ తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ జాయింట్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీఓ కార్యాలయ సమీపంలో శుక్రవారం నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయిఈశ్వరి మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులు, హెల్పర్లను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలన్నారు. పెన్షన్‌లు, ఈఎస్‌ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. సుప్రీంకోర్టు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలని, రిటైర్‌ఎంట్ బెనిఫిట్స్ టీచర్లకు పది లక్షలు, హెల్పర్స్‌కు రూ. 5లక్షలు చెల్లించాలన్నారు. ప్రమాదబీమా సౌకర్యంతో పాటూ అంగన్‌వాడీ సెంటర్ల మౌళిక సదుపాయాలు మెరుగు పరుచాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు వనిత, విజయ, రాజమణి, సునీత, హిమగిరి రాధ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## మధుయాష్కీగౌడ్‌ని విమర్శిస్తే సహించేది లేదు

కోరుట్ల, ప్రభాతవార్త



టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్‌పై గోనె ప్రకాశరావు అనే వ్యక్తి అర్ధరహిత విమర్శలు చేస్తున్నారని, విమర్శలు మానుకోవాలని బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్‌గౌడ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అ గ్రవర్ణాలకు తొత్తుగా మాట్లాడుతున్న గోనె ప్రకాష్‌రావుకు రాష్ట్రంలోని బీసీ సంఘాలు తగిన గుణపాఠం చెబుతాయన్నారు. బీసీ నాయకునిగా సమకాలీన రాష్ట్ర, జాతీయ రాజకీయాలలో కీలకమైన పదవులు చేపడుతూ ఎదుగుతున్న మధుయాష్కీగౌడ్‌ని విమర్శించడం సరికాదన్నారు.

## కోరుట్ల మున్సిపాలిటీకి ఇండియా గ్లోబల్ ఎక్సలెన్స్ అవార్డు

కోరుట్ల, ప్రభాతవార్త



పురాతనమైన గడి బురుజు సమీపంలో గల కోనేరును ఇండియన్ స్వచ్ఛత లీగ్‌లో భాగంగా శుభ్రపరించారు. చారిత్రక కట్టడమైన 11వ శతాబ్ధానికి చెందిన కోనేరును శుద్ధి చేసినందుకు గానూ ఇండియా గ్లోబల్ ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపికైంది. ఈ అవార్డును మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, మున్సిపల్ కమీషనర్ తాళ్లపల్లి రాజేశ్వర్‌లు ఢిల్లీలో అందుకోనున్నారు.

## సిరికొండలో రైతు గోదాం ప్రారంభం

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని సిరికొండ గ్రామంలో నిర్మించిన 281మెట్రిక్ టన్నుల రైతు గోదాంను టీస్కాబ్ అధ్యక్షుడు కొండూరి రవీందర్‌రావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రూ. 50లక్షలతో గోదాం నిర్మించుకోవడం హర్షనీయమన్నారు. చిన్న, సన్నకారు రైతులు ఈ సహకార సంఘాలను ఉపయోగించుకోని, అభివృద్ధిలోకి రావాలన్నారు. ఇప్పటి వరకు సిరికొండ సహకార సంఘంలో రూ. 2కోట్ల వరకు రుణాలు అందించామని, చొప్పదండి తదితర సహకార సంఘాలు అభివృద్ధిలో నడుస్తున్నాయని, అదే బాటలో సిరికొండ సహకార సంఘం అభివృద్ధి పథంలో నడిచే విధంగా రైతులు సహకరించాలన్నారు. ఈ కార ్యక్రమంలో చైర్మెన్ చుక్క దేవరాజం, డైరెక్టర్లు, డీసీఓ సత్యనారాయణగౌడ్, నాయకులు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, సీఈఓ భూంరెడ్డి, కోరుట్ల చైర్మెన్ ఎలిశెట్టి భూంరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# స్థాయిని మించి విమర్శలు చేయవద్దు

**- కౌన్సిలర్ స్థాయి లేనివారు కవితను,బిఆర్ఎస్‌ను విమర్శిస్తే ఊరుకోము**

**- బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కౌన్సిలర్ ఆడువాల జ్యోతిలక్ష్మణ్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



రాజకీయ భవిష్యత్తు,రాజకీయ ఓనమాలు నేర్పింది బిఆర్ఎస్ పార్టీ అనే విజయం తెలుసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కౌన్సిలర్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ పేర్కొన్నారు. టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపల్ చైర్‌పర్సన్ హోదా బిఆర్ఎస్ అని తెలుసుకోవాలని అన్నారు. అంతకుముందు జగిత్యాల ప్రజలకు నీకూ సంబంధం లేదు.నువ్వెవరో కూడా తెలియదు. మున్సిపల్ గేట్ కూడా చూసిన దాఖలాలు లేవు నీకని అన్నారు.కవిత గురించి మాట్లాడే స్థాయి ఉందా నీకూ నువ్వెంత,నీ స్థాయి ఎంత అని ప్రశ్నించారు.సంస్కారం నేర్చుకొని రాజకీయాలు చేయాలని,చిల్లర రాజకీయాలు మానుకోవాలని అన్నారు.మున్సిపల్ పదవి ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే సంజయ్ పెట్టిన బిక్ష అని గుర్తుంచుకోవాలని అన్నారు.కౌన్సిలర్‌గా గెలిచే దమ్ముకూడా నీకు లేదని,మూడేళ్ల పాలనలో అవినీతి తప్ప నువ్వు చేసింది ఏమి లేదని అన్నారు.అవినీతి,స్కామ్‌లు ఎక్కడ బయటకు వస్తాయోనని ముందే గ్రహించి పదవికి రాజీనామా చేసి బయటకు వెళ్లావని,మీ మూడేళ్ల అవినీతి పాలనలో 10 మంది కమిషనర్‌లు మారారని అన్నారు.కవిత ఈడి విచారణ గురించి మాట్లాడావు ఆ అర్హత నీకుందా అని ప్రశ్నించారు.మహిళా అయ్యి కూడా ఉదయం నుంచి రాత్రి 10 గంటల వరకు ఈడి అధికారుల విచారణకు సహకరించి,కడిగిన ముత్యంలా కవితమ్మ బయటికీ వచ్చింది లేడి సింగంలా అని,కళ్లు కనిపించకపోతే కంటి వెలుగు కార్యక్రమంలో చూపెట్టుకోవాలని అన్నారు.నీ అవినీతి పాలనపై మేము చర్చకు రావడానికి సిద్ధంగా ఉన్నామని,మేము కౌన్సిలర్‌లు మాత్రమే వస్తామని చర్చపెట్టుకుందామని సవాల్ విసిరారు.నీ నీతి గురించి నువ్వు చెప్పు.అవినీతి చిట్టా మేము చెప్తామని అన్నారు.తల్లిపాలు తాగి తల్లిని అవమానించే టైప్ నువ్వు తండ్రి గుండెల మీద ఆడి గుండెలపై తన్నే రకం నువ్వు పదవి హోదా బిఆర్ఎస్ పార్టీ పెట్టిన భిక్ష అని ఫైర్ అయ్యారు.కవితక్క నా ఇన్స్పిరేషన్,కవితక్క నా ఎమోషన్,కవితక్క మై ఎవిరితింగ్ అన్నావ్ అప్పుడు ఏమైందని,కవితకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దాసరి లావణ్య,కూతురు పద్మ,కొలగాని ప్రేమలత,కచ్చు లత,కస్తూరి శ్రీమంజరి తదితరులు పాల్గొన్నారు.

# నన్ను మళ్లీ ఒకసారి ఆశీర్వదించండి

**-ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్**

సారంగాపూర్,ప్రభాతవార్త :

నన్ను మళ్లీ ఒకసారి ఆశీర్వదించి వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.మండలంలో రేచపల్లి గ్రామంలో 10 లక్షలతో సిసిరోడ్ల నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. గ్రామంలో పలు చౌరస్తాలలో ఏర్పాటు చేసిన 3 హైమాస్ లైట్‌లను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ప్రారంభించారు.అనంతరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు బైరవేని జగన్ నాన్న రాజేశం ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మనోహర్‌రెడ్డి,సర్పంచ్ జయల క్ష్మారెడ్డి,ఎంపిటిసి లావణ్యగంగాధర్,కెడిసిసి జిల్లా మెంబర్ ముప్పాళ్ల రామచంద్రరావు,జిల్లా రైతుబంధు సమితి సభ్యులు కొలుమూల రమణ,వైస్ ఎంపిపి సురేందర్,ఉపసర్పంచ్ రాజేశం,గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్,మండల ప్రధాన కార్యదర్శి శేఖర్‌గౌడ్,బీర్‌పూర్ మండల అధ్యక్షులు రమేష్,మండల యూత్ అధ్యక్షులు మదన్,గ్రామ నాయకులు మహేష్,గంగమల్లు,



సంగీత్‌రాజు,రాజన్న,తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో ఉచిత మెగా వైద్య శిబిరం

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి మండల కేంద్రంలో మున్సిపల్ 11వ వార్డు కౌన్సిలర్ జక్కు పద్మ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు.స్థానిక లక్ష్మినరసింహ అపార్ట్మెంట్ ఆవరణంలో నిర్వహించిన ఇట్టి వైద్య శిబిరంలో కరీంనగర్‌లోని మెడికవర్ ఆసుపత్రి వైద్యులు తమ్మినేని హర్షత్ కుమార్‌చౌదరి,జగిత్యాలకు చెందిన దంత వైద్య నిపుణులు ఎడమల శైలేంధర్‌రెడ్డిలు తమ వైద్య సేవల్ని అందించారు.ఈ సందర్భంగా సుమారు 200 మందికి వైద్య సేవలు అందించగా వారికి షుగర్ పరీక్షలు నిర్వహించారు.అలాగే అవసరమైన వారికి ఈసిజి పరీక్షలు సైతం నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ జక్కు పద్మ మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలిస్తున్న సందర్భంగా తన భర్త జక్కు రవీంధర్ సహకారంతో ఇట్టి వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని వైద్య శిబిరంలో సేవలందించిన వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో క్యాంపు కో ఆర్డినేటర్ తిప్పని కిరణ్‌కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్,లయన్స్ క్లబ్ బాధ్యులు ఇందారపు రామకృష్ణ,జక్కు దేవేంధర్,సర్జారావు,రంగ హరినాథ్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికులు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వెల్గటూర్,ప్రభాతవార్త :



భవన నిర్మాణ,అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల కోసం నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సిఎస్‌సి జిల్లా కో ఆర్డినేటర్ శ్రీనివాస్,క్యాంపు కో ఆర్డినేటర్ ఎండి.రఫీ పేర్కొన్నారు.శుక్రవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట గ్రామంలోని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పివి రంగారావు ఇంటివద్ద ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు ఆరోగ్యవంతులుగా ఉండేందుకు రాష్ట్ర కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తుందన్నారు.ఇందులో భాగంగానే సిఎస్‌సి హెల్త్‌కేర్ ఆధ్వర్యంలో లేబర్ కార్డు కలిగిన నిర్మాణరంగంలో పనిచేస్తున్న దాదాపు 80 మంది కార్మికులకు 50 రకాల వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామసర్పంచ్ మెరుగు కొమురయ్య,ఉపసర్పంచ్ పూదరి రాజేంధర్, ఎంపిటిసి సప్ప జ్యోతిరాజు,భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎనగందుల గంగయ్య,మండల శాఖ అధ్యక్షులు తరాల చంద్రయ్య,ఉపాధ్యాక్షుడు దాంక నర్సయ్య,ప్రధాన కార్యదర్శి బండారి సత్యనారాయణ,కార్యదర్శి సిరిపురం రాజేశం,మోకనపెల్లి శ్రీనివాస్,కాశ హనుమండ్లు,మోకనపెల్లి శంకరయ్య,కాశ నందయ్య,మోకనపెల్లి బాబు,పులి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## కనకదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గశరన్నవరాత్రోత్సవాలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



కనుకదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో జరిగే సప్తమ దుర్గశరన్న వరాత్రోత్సవాలలో భాగంగా శుక్రవారం వేద బ్రాహ్మణుల సమక్షంలో శ్రీమాన్ నంబి వేణుగోపాల చార్య కౌశికచే అమ్మవారి విగ్రహ రూపకల్పనకు అంకురార్పణ చేశారు.అనంతరం శ్రీమాన్ నంబి వేణుగోపాల చార్య కౌశిక మాట్లాడుతూ కనకదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో 15.10.2023 నుండి 23.10.2023 వరకు సప్తమ దుర్గశరన్నవరాత్రోత్సవాలు అష్టలక్ష్మి దేవాలయ ఆవరణలో అంగరంగ వైభవంగా జరగనున్నాయని అమ్మవారు ప్రతి రోజుకొక రూపంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గోవిందుల రాధాకృష్ణ,వేద పండితులు,మాతలు,కనకదుర్గా సేవా సమితి కమిటీ సభ్యులు,కార్యకర్తలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సెర్ప్ మండల సమాఖ్య ఆధ్వర్యంలో స్వచ్ఛా హీ సేవా కార్యక్రమం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జగిత్యాల మండల కేంద్రంలో మండల సెర్ప్ కార్యాలయంలో స్వఛ్ఛా హీ సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ప్లాస్టిక్‌ను పూర్తిగా నిర్మూలించాలని అప్పుడే పర్యావరణ పరిరక్షణకు పాటు పడిన వారవుతామని జిల్లా ఎస్‌డిఎమ్ కో ఆర్డినేటర్ హారిణి అన్నారు.శుక్రవారం అన్నపూర్ణ,అక్షర మండల సమాఖ్యల సమావేశం నిర్వహించారు.గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు,తడి చెత్త,పొడిచెత్త సేకరణ,శ్రమదానం కార్యక్రమాల్లో మహిళ సంఘాల వారు కృషి చేయాలన్నారు.ఈ సందర్భంగా సమాఖ్య కార్యాలయ ఆవరణలో శ్రమదానం కార్యక్రమం చేయడం జరిగింది.అలాగే జిల్లాలోనే ప్లాస్టిక్ రహిత మండల సమాఖ్యగా స్టీల్ గ్లాసులు,స్టీల్ ప్లేట్స్,స్టీలు బాటిల్స్ వాడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు.అలాగే స్వచ్ఛ హీ సేవా కార్యక్రమంపై సంతకాల సేకరణ చేయడం జరిగింది.ఇంకా సెర్ప్ కార్యక్రమాలకు సంబంధించి బ్యాంక్ లింకేజి,పియంఎఫ్‌యంఇ ఎంటర్ ప్రైజెస్ గ్రౌండింగ్ గూర్చి,స్త్రీనిధి రుణాలు,మహిళ రైతు సహకార సంఘాల ఏర్పాటు,ఆడిటింగ్ తదితర అంశాలపై చర్చించడం జరిగింది.ఇట్టి సమావేశంలో ఎపియం వోదెల గంగాధర్,డియంజి డి.దేవయ్య,సిసిలు విద్యాసాగర్,గంగారాం, రవీంధర్, సంతోష్,రాజేంధర్,రెండుమండల సమాఖ్యల అధ్యక్షురాళ్లు మారు సత్తవ్వ, డి.గంగభవాని,కార్యదర్శులు భారతి,జమున,కోశాధికార్లు శ్రీలత, సుమలత, అన్ని మండలాల గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం నిరుపేదల ప్రభుత్వం

**-ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

మెట్‌పల్లి రూరల్ – ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం నిరుపేదల ప్రభుత్వం అని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పెన్షన్‌దార్ల గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌లు హాజరయ్యారు. ఈమేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధిలో అన్ని రంగాల్లో దూసుకుపోతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఏదో ఒక రకమైన పెన్షన్ వస్తుందని కుంటలు, చెరువులు ఎటు చూసిన జలకళతో నిండుగా ఉన్నాయని 24గం.ల కరెంట్, రైతులకు పంట పొలాలకి ఉచిత విద్యుత్, రైతు భీమా, రైతు బంధు లాంటి గొప్ప పథకాలు కేవలం తెలంగాణాలో మాత్రమే ఉన్నాయని తెలిపారు. కెసిఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేయాలని కోరారు. అనంతరం వర్షకొండ గ్రామంలో ఆసరా పెన్షన్ లబ్దిదారులకు కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి కంఠం భారతి రమేష్, ఎంపిపి జాజాల భీమేశ్వరి, వైస్ ఎంపిపి నోముల లక్ష్మారెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఏలాల దశరథ్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.



# భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**-కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహ్మద్ షాకీర్ సిద్దిఖీ**

మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారించాలి, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహ్మద్ షాకీర్ సిద్దిఖీ ప్రభుత్వాను డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజన కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె చేయడం ద్వారా విద్యార్థులు ఉపవాసం ఉండ వలసి వస్తుందని, వారి న్యాయ మైన డిమాండ్‌లను పరిష్కారించి పెంచిన వేతనాలు, పెండింగ్ బిల్లులు చెల్లించాల న్నారు. సిఎం కెసిఆర్ కుటుంబ పాలన సాగిస్తున్నాడాని కార్మికులు సమ్మె చేస్తుంటే పట్టించుకోవడం లేదన్నారు. సిఎం కెసిఆర్ కార్మికుల సమస్యలు పరిష్కారించని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉధ్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పట్నం శేఖర్, మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం అధ్యక్షురాలు పర్వతాల సులోచన, కూన సరస్వతి, లక్ష్మి, ప్రమీల, కార్మికులుపాల్గొన్నారు.



# కులవృత్తులపై ఆధారపడ్డ బీసీ, ఎస్సీలను మోసం చేస్తున్న కెసిఆర్

మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :

కులవృత్తులపై ఆధారపడ్డ బీసీ, ఎస్సీలను సిఎం కెసిఆర్ రాబోయే ఎన్నికల్లో ఓట్ల కోసం మోసం చేస్తు ముస్లిం దోబి ఘాట్లకు, లా ం డ్రీషాపులకు 250 యూనిట్ల ఉచిత కరెంట్ పథకాన్ని వర్తింపజేశారాని ఇట్టి రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఖండిస్తున్నట్లు బిజెపి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఒవైసిని సంతోషపెట్టడానికి రజకుల కులవృత్తిని నాశనం చేయడానికి సిఎం కెసిఆర్ పూనుకున్నారాని ఒక మతం ఓట్ల కోసం హిందూ సమాజంలో ఉనన కుల వృత్తులను అణిచివే స్తున్నారాని తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కొద్ది మైనార్టీ వర్గం ఓట్ల కోసంకెసిఆర్ బిసి కులవృత్తులపై దాడి చేయుస్తున్నారాని ఇప్పటికే వేరే వర్గం వాళ్ళు దూరండంతో తమ కులవృత్తులు వ్యాపారాలుతీవ్రంగా దెబ్బతి న్నాయని బిసి వర్గాలు మనోవేదనకు గురవుతున్నాయని తెలిపారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో బీసీ, ఎస్సీలు కెసిఆర్ చేస్తున్న ద్రోహాన్ని గమనిస్తున్నారాని రాష్ట ్రంలోని రజకులకు బిజెపి అండగా ఉంటుందని సమిష్టిగా కెసిఆర్ మత దురహంకారంపై పోరాడుదాం కులవృత్తులను కాపాడుకుందామని పిలుపునిచ్చారు.

# ఆయిల్ ఫాం సాగు విధానంపై రైతులకు అవగాహన

మెట్‌పల్లి రూరల్ – ప్రభాతవార్త :

మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో ఆయిల్ ఫాం సాగు విధానంపై రైతులకు శుక్రవారం వ్యవసాయాధికారి షాహిద్ అలీ అవగాహన సదస్సు కల్పించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఆయిల్ ఫాం సాగుకై రైతుకు ఎకరానికి 57 మొక్కలు అందించనున్నట్లు తెలిపారు. ఎస్సి, ఎస్టి రైతులకు డ్రిప్ ఇరిగేషన్ 100శాతం సబ్సిడి, ఇతర రైతులకు 90శాతం సబ్సిడి ఉంటుందన్నారు. ఎకరానికి సుమారు లక్ష యాభైవేల రూ.ల ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుగుణ రాకేష్, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# జిల్లా నూతన కార్యవర్గం ఈనెల 24న ఎన్నిక

**- రాష్ట్ర కార్యదర్శి మాటూరి రత్నం**

ఓదెల, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గం సెప్టెంబర్ 24 ఆదివారం పెద్దపల్లిలోని సాయి గార్డెన్ లో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోబడుతుందని రాష్ట్ర కార్యదర్శి మాటూరి రత్నం తెలిపారు. ఆయన మాట్లాడుతూ... ఈ ఎన్నికకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ఐలయ్య హాజరవుతారని, కావున అంబేద్కర్ యువజన సంఘం కార్యకర్తలు, అభిమానులు, ఎస్‌సి, ఎస్‌టి, బిసిలతో పాటు విద్యార్థులు, యువకులు, మహిళ సోదరీమణులు, మేధావులు, అంబేద్కర్ భావజాలం కలిగిన అన్ని వర్గాల వారిని కమిటీలో తీసుకోబడునని తెలిపారు. కావున ఈ సమావేశానికి అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

# రాబోయే తరాలకు శాపంగా మారిన పిల్లల క్యాన్సర్

**-మల్లాపూర్ లయన్స్‌క్లబ్**

మల్లాపూర్ – ప్రభాతవార్త :

ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం నాలుగు లక్షల మంది పిల్లలకు క్యాన్సర్ గురి కావడం జరుగుతుంది. బాలల క్యాన్సర్ గుర్తించడం పట్ల అవగాహన సదస్సు ప్రతి సంవత్సరం సెప్టెంబర్ మాసంలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్ ఆధ్వర్యంలో చిన్నపిల్లల క్యాన్సర్ అవగాహన, వ్యాధి లక్షణాలతో కూడిన కరపత్రాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. ఈ మేరకు వైద్యాధికారిణి వాహిని మాట్లాడుతూ రాబోవు తరాలకు శాపంగా మారిన ఈ చిన్న పిల్లల క్యాన్సర్ భూతం ముందు తరాలకు సోకకుండా ఉండాలంటే వ్యాధి బారిన పడకుండా ముందు జాగ్రత్తగా గర్భవతులు మంచి ఆహారం తీసుకోవడం వలన ఆరికట్టవచ్చని తెలిపారు. ఈ క్యాన్సర్ వ్యాధి ముఖ్యంగా పర్యావరణ కాలుష్యం, వాతావరణంలో జరిగే మార్పు వల్ల కూడా క్యాన్సర్ రావచ్చని తెలిపారు. క్లబ్ రీజినల్ సెక్రటరి రు ద్ర రాంప్రసాద్, సభ్యులు ముత్యాల రమేష్, మోర సతీష్, క్యాతం సురేష్, రామకిషన్, రామ్మోహన్, శ్రీనివాస్, ఎఎన్ఎం కోమల, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

వరంగల్,ప్రభాతవార్త :

త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పోలీస్ అధికారులు సన్నద్ధం కావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ అధికారులకు సూచించారు.ఎన్నికలు సమీపిస్తున్న వేళ వరంగల్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణపై కమిషనర్ పోలీస్ అధికారులతో కలిసి శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

# మెట్‌పల్లి వార్త



# అన్నదానానికి ఆర్థిక సాయం అందజేత

ఇబ్రహీంపట్నం – ప్రభాతవార్త :

మండలంలోని డబ్బా గ్రామంలో అనిల్‌దీప్‌గౌడ్ చెర్లపల్లి ఫౌండేషన్, చైర్మెన్ మెట్‌పల్లి ఆధ్వర్యంలో డబ్బా లోకల్ పబ్జి ప్లేయర్స్ యూత్‌కు గణపతి నవరాత్రుల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం కొరకు సర్వాయి పాపన్న గీత కార్మికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌గౌడ్, ఇబ్రహీంపట్నం మండలాధ్యక్షుడు నేరెళ్ళ సుభాష్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో రూ.5వేలను యూత్ అధ్యక్షుడు కనుక నాగరాజ్‌కు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు ఎలుక ఆశోక్‌గౌడ్, సంఘ సభ్యులు చిన్న మల్లయ్య, అబ్బూరి ఎల్లాగౌడ్, ప్రకాష్, సుధావేణి శ్రీనివాస్, కుంట ప్రశాంత్, వెంకటేష్, చిన్న మల్లేష్, అబ్బూరి శ్రీనివాస్, రమేష్, లింగాగౌడ్, సంఘ సభ్యులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# కంటి వైద్య శిబిరంకు విశేష స్పందన

ఇబ్రహీంపట్నం – ప్రభాతవార్త :



మండలంలోని వర్షకొండ గ్రామంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయగా శిబిరంను సర్పంచ్ దొంతుల శ్యామలతో డా.కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించారు. 108 మంది వైద్య పరీక్షలు నిర్వారణ చేసుకోగా 32 మందిని ఆపరేషన్ నిమిత్తం కరీంనగర్‌లోని రేకుర్తికి ప్రత్యేక వాహనంలో తరలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పొనుకంటి వెంకట్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు నోముల రంజిత్‌రెడ్డి, నాయకులు దొంతుల తుకారాం, సెక్రటరి రెబ్బట రాజేందర్ యాదవ్, సభ్యులు ఆరెపల్లి రాజేందర్, రాజేశ్వర్, గడ్డం శేఖర్‌రెడ్డి, అలిశెట్టి మోహన్, బోనగిరి భూమేష్, ఎఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కొనసాగుతున్న వినాయక నవరాత్రులు

మెట్‌పల్లి టౌన్ – ప్రభాతవార్త :



వినాయక నవరాత్రుల్లో భాగంగా పట్టణంలోని మేరు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద కుంకుమ పూజ, లక్ష్మి గణపతి పూజ కార్యక్రమాను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మేరు సంఘం సభ్యులు అన్ని ఏర్పాట్లు చేయగా భక్తులకు అన్నదాన కార్యక్రమాను నిర్వహించారు. కాగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు-సరోజన దంపతులు, మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ హాజరవ్వగా మేరు సంఘ సభ్యులు వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండేలా చూడాలని వినాయకుడిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేరు సంఘం అధ్యక్షుడు రాంగిరి సత్యం, సభ్యులు గుండపల్లి అంజన్న, వెల్లుల్ల శంకర్, దాసమయ్య దేవదాయ శాఖ అధ్యక్షుడు శ్రీరాం ప్రకాష్, కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# సాదాసీదాగా జడ్పీ సమావేశం

- శాఖల వారిగా అధికారుల ప్రగతి నివేదికలు
- సమస్యలపై మాట్లాడని ప్రజాప్రతినిధులు
- 92 కోట్ల విద్యుత్ బకాయిలు చెల్లించాలని సెస్ చైర్మన్ విజ్ఞప్తి
- దసరా పండుగ నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం
- జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి

సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త ః



రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ సమావేశం సాదాసీదాగా జరిగింది. జిల్లాలో అనేక సమస్యలున్న ప్రజాప్రతినిధులు మొక్కుబడిగా హాజరై వెళ్ళిపోతున్నారనే విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. సమావేశంలో శాఖల వారిగా ప్రగతి నివేదికలు చదువుతున్నారే తప్ప తమ మండలాలలో నెలకొన్న సమస్యలను సమావేశంలో ప్రస్తావించడం లేదనే అభిప్రా యాలు వ్యక్తమవుతున్నాయి. శుక్రవారం సిరిసిల్ల ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్‌లో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఎజెండాలో 36 శాఖలకు సంబంధించిన నివేదికలు పొందుపర్చారు. సమావేశం మొత్తం మొక్కు బడిగా సాగింది. శాఖల వారిగా అధికారుల ప్రగతి నివేదికలు చదవడం వరకే పరిమితం అయింది. ఒకరిద్దరు తప్ప హాజరైన మిగతా జడ్పీటీసీలు, ఎంపి పిలు సమావేశంలో మాట్లాడడం కనిపించలేదు. అధికార పార్టీకి చెందిన సభ్యులే ఉండడంతో సమస్యలపై ఎవరు కూడ సమావేశంలో మాట్లాడక పోవడంతో సమావేశం మొత్తం సాదాసీదాగా కొనసాగింది. కొత్త రేషన్ కార్డులు, కొత్త పింఛన్‌లు, ఇటీవల వరదలకు అస్తవ్యస్థంగా మారిన రోడ్ల తదితర సమస్య లపై ఎవరు కూడ ప్రస్తావించలేదు. పిహెచ్‌సి పరిధిలో నర్సులు లేక ఇబ్బందులు ఎదురవు తున్నాయని వెంటనే ఏర్పాటు చేయాలని ఎల్లారెడ్డిపేట ఎంపిపి పిల్లి రేణుక కోరారు. వేములవాడ ఎంపిపి మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ హన్మాజీపేట పిహెచ్‌సి లోపలకు వెళ్ళడానికి దారి లేకపోవడంతో రోగులు అవస్థలు పడుతున్నారని వ్యాఖ్యానించగా నిధులు కేటాయించినట్లు జడ్పీ సిఈఓ గౌతం రెడ్డి సమాధానం చెప్పారు. ముస్తాబాద్ ఎంపిపి జనగామ శరత్ రావు మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో చాల మార్పులొచ్చాయని మండల విద్యాధికారి లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని కనీసం మండలానికి ఒక రోజుఅయిన ఇంచార్జి ఎంఈఓ వచ్చేలా చూడలన్నారు. మండలంలో పలు పాఠశాలల్లో తక్కువ పిల్లలున్న చోట ఎక్కువ ఉపాధ్యాయులు ఉన్నారని ఎక్కువ ఉపాధ్యాయులున్న చోట తక్కువ పిల్లలున్నారని వారిని అడ్జెస్ట్ చేయలన్నారు. ఎక్కువ మంది ఉపాధ్యాయులు ఉన్నవారిని గుర్తించి వేరే స్కూల్స్ కు పంపించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాధికారి తెలిపారు. రుద్రంగి మండలం మానాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని జడ్పీటీసీ గట్ల మీనయ్య సమావేశం దృష్టికి తెచ్చారు. సెస్ చైర్మన్ చిక్కాల రామారావు మాట్లాడుతూ జిల్లాలో సెస్ పరిధిలో మొత్తం 92 కోట్ల బకాయిలున్నాయని తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఇతర వాటికి సంబంధించిన మొత్తం బకాయిలను చెల్లించేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామ సర్పంచ్‌లు వాటర్‌కు సంబంధించి మీటర్లను బిగించాలని లేని పక్షంలో సబ్సిడీ నష్టం జరుగుతుందన్నారు. డబుల్‌బెడ్ రూం ఇండ్లు, ఆర్‌అండ్‌ఆర్ కాలనీలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆర్‌అండ్‌బి, టెక్స్‌టైల్ పార్క్, రైతు వేదికలు, వైకుంఠదామాలు తదితర వాటికి వాడిన విద్యుత్ బకాయిలు పేరుకుపోయాయని జిల్లా అధికారులు దృష్టి సారించి విద్యుత్ బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లక సంబంధించిన విద్యుత్ బకాయిలు వచ్చిన కాడికి చెల్లించడం జరిగిందని మిగతా రాగానే ఇస్తామని జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ తెలిపారు. అనంతరం జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశ్యంతో దసరా పండుగ కానుకగా ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుడుతుందన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండ చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆమె ఆదేశించారు. మంత్రి కెటిఆర్ చొరవతో జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో ఆదర్శంగా నిలుస్తోందన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో ప్రతి గడపకు అందేలా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేయలన్నారు. జడ్పీ సమావేశంలో సభ్యులు ప్రస్తావించిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి సాధ్యమైనంత త్వరగా అధికారులు పరిష్కారం చూపాలన్నారు. మండలాల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎంపిపీలు, జడ్పీటీసీలతో సహా స్థానిక ప్రజాప్రతినిధులకు అధికారులు తప్పని సరిగా సమాచారం ఇవ్వలన్నారు. ఈ సమావేశంలో టెక్స్‌టైల్స్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గడ్డం నర్సయ్య, అడిషనల్ కలెక్టర్‌లు ఖీమ్యానాయక్, గౌతం రెడ్డి, ముస్తాబాద్, వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట, తంగళపల్లి, గంభీరావుపేట, బోయినపల్లి, రుద్రంగి , వేములవాడ రూరల్, చందుర్తి జడ్పీటీసీలు నర్సయ్య, కళావతి, చీటి లక్ష్మణ్‌రావు, పూర్మాని మంజుల లింగారెడ్డి, కొమిరిశెట్టి విజయ లక్ష్మణ్, కత్తెరపాక ఉమ కొండయ్య, మీనయ్య, వాణి, కుమార్, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, ఎంపిపీలు జనగామ శరత్ రావు, పిల్లి రేణుక, పడిగెల మానస రాజు, భూల సంతోష్, బంద మల్లేశం, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల వార్త

## కేసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః



వేములవాడ రాజన్న ఆలయం అభివృద్ధికి 100 కోట్లు నిధులు మంజూరు చేయడం లేదు అభివృద్ధి చేయడం లేదని బిజెపి నాయకుడు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడెపు రవీందర్ అన్నారు. వేములవాడ ఆలయం, యాదాద్రి ఆలయ నిధుల మంజూరు చేయలని జీవో అమలుపై బిజెపి పట్టణ శాఖ అధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సిఎం కేసిఆర్ దిష్టి బొమ్మను దగ్దం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వేములవాడ ఆలయం అభివృద్ధికి సంవత్సరానికి 100 కోట్లు మంజూరు చేయడం లేదని ఆరోపించారు. సిఎం కేసిఆర్ కామారెడ్డి నియోజకవర్గంకు వేములవాడ ఆలయం యాదాద్రి ఆలయం నుండి 5 కోట్ల నిధులు మంజూరు చేయాలని దేవాదాయ శాఖ కమిషనర్‌కు తెలుపుగా వెంటనే జీవో జారి చేయడం జరిగిందని అన్నారు. వేములవాడ ఆలయంకు భక్తులు ఇతర రాష్ట్ర నుండి వచ్చే వారికి కనీస మౌళిక వసతులు ఏర్పాటు చేయడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడ నాగుల శ్రీనివాస్, కైలాస్, కమాలకర్‌రావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో స్కాలర్‌షిప్ వెంటనే విడుదల చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః



పెండింగ్‌లోని స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్ మెంట్స్ వెంటనే విడుదల చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మక్కపల్లి పూజ అన్నారు. ఫీజు రియంబర్‌మెంట్ విడుదల చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ అధ్వర్యంలో ఫీజు దీక్షను ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మక్కపల్లి పూజ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ బకాయిలు విడుదల చేయకపోతే ఉద్యమాలు ఉదృతం చేయడం జరుగుతుందని అన్నారు. పెండింగ్‌లో ఉన్న 5177 కోట్ల స్కాలర్ షిప్, ఫీజు రియంబర్ మెంట్ విడుదల చేయలని డిమాండ్ చేశారు. విద్య వ్యవస్థను ప్రభుత్వం బ్రష్టు పట్టించిందని అన్నారు. స్కాలర్ షిప్ తో సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని అన్నారు. ఫీజు ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. తక్షణమే విద్యారంగ సమస్యలు పరిష్కం కోసం ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్, రాకేష్, వేణు, అధిత్య, సాయిచరణ్, అరవింద్, భాను, శ్రీకాంత్, నవీన్, లహరిక, శృతి, సంజన, తదితరులు పాల్గొన్నారు.

## అనర్హులైన వారికి డబుల్ బెడ్‌రూంలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః



అనర్హులైన వారికి డబుల్ బెడ్ రూంలు పంపిణీ చేశారని అర్హులైన లబ్ధిదారుల ఇవ్వడం లేదని సిపిఎం నాయకులు ఎగమంటి ఎల్లారెడ్డి అన్నారు. డబుల్ బెడ్ రూంలు రాని వారు మున్సిపల్ కార్యలయంలో ఎదుట రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులుగా 4వేల మందిని గుర్తించి వారికి ఇండ్లు పంపిణీ చేస్తామని అన్నారు. డ్రాలో కొంత మంది పేర్లు రాలేకపోవడంతో ధర్నాలు చేయడంతో వారికి స్థలం కేటాయించి ఇంటి నిర్మానికి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని సంవత్సరం గడిచిన ఎలాంటి చర్యలు చేయడం లేదని అన్నారు. అనర్హులకు మాత్రం మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్ డబుల్ బెడ్ రూంలు పంపిణీ చేశారని ఆరోపించారు. ఇండ్లు ఉన్న వారికి ఇండ్లను ఇవ్వడం జరిగిందని అన్నారు. రోడ్డుపై బైఠయించిన లబ్ధిదారులను పోలిసుల అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో గణేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

కోనరావుపేట, ప్రభాతవార్త




పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటామని సర్పంచ్ కేతిరెడ్డి అరుణరెడ్డి అన్నారు. శుక్రవారం కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో భాగంగా తడి చెత్త, పొడి చెత్త పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామంలో డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా పంచాయతీ ట్రాక్టర్‌లో వేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి అవరణలో నీటి నిల్వ ఉంచకోవద్దనీ, నీటి నిల్వతో ఈగలు, దోమల బెడదతో డెంగ్యూ వ్యాధి సోకే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లేశం, సెస్ మాజీ చైర్మన్ జగన్మోహన్‌రెడ్డి, వార్డు సభ్యులు లక్ష్మణ్, తిరుపి, మంగ, కార్యదర్శి కవిత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరునికి 108 రకాల నైవేధ్యాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సింగరేణి అధికారుల నివాసంలో బంగ్లాస్ ఏరియాలో నెలకొన్న వినాయక మండపం వద్ద లేడీస్ క్లబ్, అధికారుల సతీమణులు 108 రకాల నైవేధ్యాలను స్వామివారికి నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్, సేవా అధ్యక్షురాలు చింతల లక్ష్మి శ్రీనివాస్ హాజరై, స్వామివారికి కృపా కటాక్షలు అందరి మీద ఉండాలని, స్వామివారికి కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.

# కొట్టుకుపోయిన కోట్లు

- పనులు కాకుండానే పగుళ్లు - రహదారి పూర్తి కాకుండానే వరదార్పణం
- ధర్మారం నుంచి చంద్రగిరి ప్రధాన రహదారి అధ్వాన్నం
- రహదారి వెంట వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్న జనం
- రెండేళ్లైనా పూర్తి కాని రహదారి
- నాసిరకం పనులతో వర్షానికి ధ్వంసం - పట్టించుకోని అధికారులు





**కోనరావుపేట,ప్రభాతవార్త:** కళ్ల ఎదుటే కోట్ల నిధులు కొట్టుకుపోతున్న చోద్యం చూస్తున్న అధికారులు. గ్రామీణ ప్రాంతాలకు మెరుగైనా రహదారులు ఏర్పాటు చేయాలనే ప్రభుత్వాల లక్ష్యానికి అధికారులు తూట్లు పొడుస్తున్నారు. కోట్ల నిధులు మంజూరు చేసి, తారు రోడ్డు నిర్మాణాలు చేపట్టాలనీ నిధులు మంజూరు చేస్తే, కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం, అధికారుల నిర్లక్ష్యానికి గ్రామీణ ప్రాంతాల ప్రజలు నిత్యం గుంతల రోడ్లపై ఇబ్బందులు పడుతున్నారు. కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా రోడ్డు కొట్టుకపోయి, గుంతలు, కోతలకు గురైంది. దానికి మరమ్మతులు చేపట్టాల్సిన కాంట్రాక్టర్ పట్టించుకోకపోగా, అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తన్నట్లు వ్యవహరిస్తున్నారు. ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం ద్వారా ధర్మారం నుంచి నాగారం వయా రామన్నపేట నుంచి వేములవాడ అర్బన్ మండలం చంద్రగిరి 6.52 కిలో మీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణం కోసం రూ.266.06 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. సదరు పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ 2021 నవంబర్ మాసంలో పనులు ప్రారంభించారు. కానీ ఈ రహదారి వెంట ఉన్న వ్యవసాయ బావులకు సైడ్ వాల్స్ నిర్మాణం చెపట్టి, నాగారం గ్రామంలోనే కేవలం మట్టి రోడ్డు మాత్రం నిర్మాణం చేపట్టాడు. నాగారం నుంచి రామన్నపేట గ్రామ శివారు వరకు మట్టి రోడ్డు నిర్మాణం చేపట్టి,పనులను మధ్యలోనే నిలిపివేశాడు. పనులను పర్యవేక్షించాల్సిన ఇంజనీరింగ్ అధికారులు మాత్రం పట్టించుకోకపోవడంతో కాంట్రాక్టర్ మాత్రం రోడ్డు నిర్మాణం పనులను ఇష్టారాజ్యంగా చేపట్టాడు. దీంతో ఇటీవల కురిసిన వర్షానికి రోడ్డు కొట్టుకుపోయి, కోతలు, గుంతలు పడి, పెద్ద వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. గతంలో పనులు జరుగుతున్న సమయంలోనే రోడ్డు నిర్మాణాలకు ఇసుకకు బదులుగా డస్ట్‌తో పనులు చేస్తున్నారని గ్రామస్తులు అడ్డుకున్నప్పటికి, అధికారుల అండ దండలతో నాసిరకం పనులు చేపట్టారు. దాని ఫలితంగా చిన్నపాటి వర్షానికే రోడ్డు కొట్టుకుపోయి, వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగిస్తుంది. నిత్యం ఈ దారి వెంట వేములవాడ, సిరిసిల్లకు వెళ్లె వాహనదారులు రోడ్డంతా కొట్టుకుపోవడంతో నిత్యం ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు సరిపోవడం లేదని ప్రభుత్వానికి సదరు కాంట్రాక్టర్ మొర పెట్టుకోవడంతో అధనంగా నిధులు మంజూరు చేసింది. తారు రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్ల 50 లక్షల వరకు నిధులు మంజూరుకు ప్రభుత్వం అంగీకరించింది. అయినప్పటికి రెండేళ్లుగా పనులు నత్తనడకన సాగడంతో పాటు నాసిరకం పనులు చేపట్టడంతో వానలకు కొట్టుకుపోయే పరిస్థితి దాపురించింది. కొట్టుకుపోయిన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి స్పందించి రోడ్డు పనులను వెంటనే చేపట్టి, నాణ్యమైనా ప్రమాణాలతో రోడ్డు నిర్మాణం చేపట్టాలని నాలుగు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ అవార్డు అందుకున్న
# జమ్మికుంట పల్లె దవాఖానా-2



**జమ్మికుంట, ప్రభాత వార్త:** ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తున్న గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య, ఆరోగ్య సంరక్షణ కేంద్రాలను జాతీయ వైద్య బృందం గుర్తించి జమ్మికుంట పట్టణంలోని జమ్మికుంట పల్లె దవాఖాన -2కు నేషనల్ క్వాలీటీ అస్యూరెన్స్ స్టాండర్స్ గుర్తింపు లభించింది. జమ్మికుంట పల్లె దవాఖాన-2 ఎన్క్వాస్ గుర్తింపు రావడం అభినందనీయమని జిల్లా వైద్యాధికారి లలితాదేవి అన్నారు. గత నెలలో కరీంనగర్ జిల్లాలో జాతీయ వైద్య బృంద సభ్యులు జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట సంరక్షణ కేంద్రం-2 లో (పల్లె దవాఖాన) ప్రజలకు అందిస్తున్న ఉత్తమ సేవలు, వసతులు, జాతీయ ఆరోగ్య మిషన్ కార్య క్రమాల అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వారి పరిశీలనలో జమ్మికుంట ఆరోగ్య సంరక్షణ కేంద్రం-2 పల్లె దవాఖానా అన్ని ప్రమాణాలను పాటించడంతో జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది.

## బాల బాలికలు యుక్త వయస్సులో వచ్చే ఆలోచనలతో ఆకర్షణకు లోనుకావద్దు

- చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ సంపత్



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** శుక్రవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భగత్ నగర్ ట్రినీటి గర్ల్స్ జూనియర్ కళాశాల, హౌసింగ్ బోర్డ్ కాలనీ కుమార్ వాడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అబ్బాయిలకు, అమ్మాయిలకు విడి విడిగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ సంపత్ పాల్గొని అబ్బాయిలకు, అమ్మాయిలకు యుక్త వయస్సులో వచ్చే మార్పుల వలన తెలిసి తెలియక ఎక్కువ ప్రేమకు ఎక్కువ ఆకర్షితులు అవుతున్నారు. అలా కాకూడదు అని అన్నారు. సినిమాలలో, సీరియల్‌లలో చూపించే ప్రేమ చిత్రాలు ప్రేమ వరకే చూపిస్తారు, పెళ్లి తరువాత వచ్చే కష్టాలను చూపించరని తెలిపారు. అనంతరం ఆడపిల్లలపై జరుగుతున్న లైంగిక నేరాల గురించి, లైంగిక నేరాల నిరోధక చట్టం 2012 గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డీసీపీఓ శాంత, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సాయి కిరణ్, కళాశాల, పాఠశాల ప్రిన్సిపాల్స్, సూపర్ వైసర్స్, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలకు నిర్వాహకులకు బాసటగా మంత్రి గంగుల

- వినాయక మండపాల నిర్వాహకులను ఇబ్బందులకు గురి చేయొద్దు
- ఎల్త్రకిసిటీ అధికారులకు రూ.4 లక్షల చెక్కును అందజేసిన మంత్రి గంగుల

**కరీంనగర్ ప్రభాతవార్త** కరీంనగర్ నియోజకవర్గంలోని వినాయక మండపాలకు అవసరమైన కరెంట్ కోసం మంత్రి గంగుల కమలాకర్ తన సొంత నిధులు రూ.4 లక్షల చెక్కును ఎలక్ట్రిసిటీ అధికారులకు అందజేశారు. శుక్రవారం మంత్రి కలెక్టర్ కార్యాలయంలో వినాయక మండపాలకు విద్యుత్ సౌకర్యం కల్పించే విషయంలో ఎలక్ట్రిసిటీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. కరీంనగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతియేటా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలకు విద్యుత్ బిల్లులు తానే చెల్లిస్తున్నాని గుర్తు చేశారు. వినాయక చవితి పండుగను ప్రశాంతంగా జరుపుకునేందుకు, అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మండపాల వద్ద సురక్షితమైన విద్యుత్ సరఫరా చర్యలు చేపట్టేలా అధికారులను ఆదేశించాలని తెలిపారు. వినాయక మండప నిర్వాహకులను కరెంటు బిల్ పేరుతో ఇబ్బందులకు గురి చేయద్దని, వినాయక మండప నిర్వాహకులు విద్యుత్ అధికారులకు సహకరించాలని స్పష్టం చేశారు. ఈ




కార్యక్రమంలో కలెక్టర్ బి.గోపి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, జడ్పీ చైర్మన్ కనమల్ల విజయ, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, బారాసా నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, ఎస్ఈ గంగాధర్, డీఈ రాజం, టౌన్ ఏడీఈలు నరేందర్, సుధీర్, రురల్ ఏడీఈ రాజు పాల్గొన్నారు.

# ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్దరణలో బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు రెండు విఫలం

- ఎనిమిదవ నిరసన పాదయాత్రలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి

**మల్లాపూర్ - ప్రభాతవార్త :** మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ మూసివేసి నేటికి ఎనిమిది సం.లు గడిచాయని దీనికి నిరసనగా రైతులు, ఫ్యాక్టరీ ఉద్యోగుల కార్మికుల పక్షాన కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జిజువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావులు నిలబడి ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని డిమాండ్ చేస్తూ ఆయిలాపూర్ గ్రామం నుండి యూసుఫ్ నగర్‌మీదుగా ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ వరకు సుమారు 7కి.మీ పెద్ద ఎత్తున ఎనిమిదవ నిరసన పాదయాత్ర శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా జువ్వాడి సోదరులు వినాయక మండపంలో ప్రత్యేక పూజలునిర్వహించి సిఎం కెసిఆర్ ఎన్నికలలో లబ్ధి పొందేందుకు ఇటీవల అమలు చేస్తున్న పలు పథకాల లాగానే మన చక్కెర ఫ్యాక్టరీ కూడా పునరుద్ధరణ చేసేలా చూడాలని ప్రార్థించిన పిదప పాదయాత్రచేపట్టారు. పాదయాత్ర పొడవునా యువతి,యువకులు,రైతులు, వ్యవసాయ కూలీలను కలుస్తూ పాదయాత్ర పూర్తి చేసుకుని ఫ్యాక్టరీ ముందర నిరసన కార్యక్రమంలో జువ్వాడి సోదరులు మాట్లాడుతూ బంగారు తెలంగాణ అంటే వ్యవసాయాధారిత పరిశ్రమైనచక్కెర ఫ్యాక్టరీ మూసివేయడమా అని ప్రశ్నించారు. కోరుట్ల ఎమ్మెల్యేకు కమీషన్ల, కలెక్షన్ల మీద ఉన్న శ్రద్ధ, తనయుడు కల్వకుంట్ల సంజయ్‌కు ఎన్నికల ప్రచారంలో మీద ఉన్న ఆసక్తిలో ఒక్క శాతం కూడా షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ మీద లేదనే విషయం ప్రజలకు స్పష్టంగా అర్థమైందన్నారు. గతంలో ఇక్కడి నుండి ఎంపిగా ప్రాతినిథ్యం వహించిన కల్వకుంట్ల కవిత కూడా షుగర్ ఫ్యాక్టరీని వంద రోజుల్లో తెరిపిస్తానని మాట ఇచ్చి నెరవేర్చక పోవడంతో ఈ ప్రాంత రైతులు తదుపరి ఎంపి ఎన్నికల్లో కవితకు తగిన బుద్ధి చెప్పారానే విషయంను ఎమ్మెల్యే మరువవద్దని రాబోయే ఎన్నికల్లో కూడా ఎమ్మెల్యే కల్వకుంట్లకు చెరుకు రైతులు రాజకీయ సమాధి చేయడం తథ్యమని తెలిపారు. గత ఎన్నికల సమయంలో ప్రస్తుత నిజామాబాద్ ఎంపి అర్వింద్ ధర్మపురి షుగర్ ఫ్యాక్టరీని కొనుగోలు చేసి నడిపిస్తానని కళ్ళబోళ్ళు మాటలు చెప్పి రైతులను మోసం చేసి గెలిచారాని రైతుల నిరసన సెగ భయంతో బాండ్ పేపర్ అర్వింద్ అధనపు భద్రత లేకుండా వీధుల్లో గాని స్వంత పార్లమెంట్ నియోజకవర్గంలోకూడా తిరగని దుస్థితి తెచ్చుకున్నాడాని తెలిపారు. రాహుల్‌గాంధీ వరంగల్ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వచ్చిన వెంటనే మూతపడిన షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని తెలిపిన విషయాన్ని , హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా కోరుట్ల నియోజకవర్గంకు వచ్చిన కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలలోపు షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని అన్న విషయాలను గుర్తుకు చేశారు. కాంగ్రెస్ నాయకులు పెరుమాండ్ల సత్యనారాయణ, పన్నాల అంజిరెడ్డి, పులిరెడ్డి, కుర్మా తిరుపతిరెడ్డి, గంగిరెడ్డి, రాజేంధర్, రాజేష్, మహేష్, వంశీ, గణేష్, తిరుమల గంగాధర్, జెట్టి లింగం, శ్రీకాంత్‌రెడ్డి, అంజిరెడ్డి, మహేంధర్‌రెడ్డి, సాయి, రాజరెడ్డి, అందెమారుతి, సురేంధర్‌రెడ్డి, పోతు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# గణేశున్ని దర్శించుకున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**సారంగాపూర్,ప్రభాతవార్త :** సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామంలో శివసేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశున్ని శుక్రవారం మాజీ మంత్రి పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామచంద్రారెడ్డి, ఆకుల రాజిరెడ్డి, జితేంధర్‌రెడ్డి, ప్రసాద్‌గౌడ్, నర్సింహారెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# అన్ని కుల సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**- శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ**

**- మంత్రి గంగుల కమలాకర్**



**కరీంనగర్ ప్రభాతవార్త:** రాష్ట్రంలో అన్ని కుల సంఘాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలియజేశారు. శుక్రవారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నగర మేయర్ సునీల్‌రావుతో కలిసి భూమిపూజ చేశారు. భూమి పూజకు విచ్చేసిన మంత్రి గంగులను కొడూరి సత్యనారాయణ గౌడ్ శాలువాతో సత్కరించి ఆహ్వానించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలతో మంత్రిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు కులసంఘాలను పట్టించుకోలేదని, తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన కులాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ భారీగా నిధులు కేటాయిస్తున్నారని గుర్తు చేశారు. ఎంట్రెన్స్ ప్లాజాగా ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని తీర్చిదిద్దుతామని ప్రకటించారు. ఎల్ షేప్‌లో సరికొత్తగా భవనాన్ని పూర్తి చేసే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. రెస్టారెంట్స్, కాన్ఫరెన్స్ హాల్స్‌కు కిరాయికిచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రివర్ ఫ్రంట్‌కు వెళ్లాలంటే ఎల్లమ్మ ఆలయం నుండే వెళ్లే విధంగా రూపొందించనున్నామని తెలిపారు. రివర్ ఫ్రంట్‌ను ధీటుగా డిజైన్ అడ్వాన్స్‌గా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, కార్పొరేటర్లు మహేందర్ యాదవ్, భూమా గౌడ్, గుగ్గిళ్ళ జయశ్రీ, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, గౌడ కుల సంఘ నేతలు, కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మద్దతు ధర, మార్కెట్ గ్యారంటీకి చట్టాలు తేవాలి

**- ఢిల్లీ రైతాంగా పోరాట స్ఫూర్తిగా ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి**

**- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్**



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** రైతు పండించే ప్రతి పంటకూ మద్దతు ధర, గ్యారంటీ మార్కెట్ కల్పించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు తీసుకురావాలని, కేరళ తరహా రైతు రుణవిమోచన, మద్దతు ధర కల్పించే చట్టాలను చేయాలని, పరిశ్రమల్లో ఉత్పత్తులకు ధర నిర్ణయించినట్టుగానే రైతు పండించే పంటలకు రేటు నిర్ణయించే చట్టాన్ని తేవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ అన్నారు. కానీ కేంద్రంలోని బీజేపీ సర్కారు రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చే కుట్ర చేస్తుందని, దాన్ని తిప్పికొడుతూ ఢిల్లీ కేంద్రంగా దేశవ్యాప్తంగా కార్మిక, కర్షక సంఘాలు ఐక్యంగా రైతులతో కలిసి చేసిన సుదీర్ఘపోరాటంతో ప్రభుత్వం దిగొచ్చి చట్టాలు వెనక్కి తీసుకోవడమేగాకుండా క్షమాపణలు చెప్పిన చరిత్రను ప్రపంచమంతా చూసిందని, ఆ పోరాట స్ఫూర్తితోనే రాష్ట్ర రైతాంగం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ముకుందలాల్ మిశ్రా భవన్‌లో మూడు రోజులపాటు నిర్వహించే రాష్ట్ర స్థాయి శిక్షణాతరగతులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ముందుగా సంఘం జెండా ఆవిష్కరించి అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణ వెంకట్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో టి.సాగర్ ప్రారంభోపాన్యాసం చేశారు. రాష్ట్రంలో నీళ్లు, సరిపడా విద్యుత్ సౌకర్యంతో పెద్దఎత్తున వరి పండుతున్నా, రైతాంగం మాత్రం నష్టాల్లో ఉంటున్నారని అన్నారు. ఈ శిక్షణా తరగుతల ప్రారంభ సభలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్మారెడ్డి రాజిరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.శోభన్, సత్తిరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు మిల్కూరి వాసుదేవరెడ్డి, గంగాధరప్ప, అలివేలు, అంజలయ్య గౌడ్, సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు శీలం అశోక్, జే.జనార్ధన్‌రెడ్డి, గుండేటి వాసుదేవ్, లంబు లక్ష్మారెడ్డి, వరాల రవికుమార్, ఎల్లయ్య, వివిధ జిల్లాల రైతు ప్రతినిధులు హాజరయ్యారు.

# పార్టీ నాకు అవకాశమిస్తుందని ఆశిస్తున్నా

**- కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలువబోతుంది**

**- నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ నియోజకవర్గ ప్రజలకు సేవచేసే భాగ్యం కాంగ్రెస్ పార్టీ కల్పిస్తుందని ఆశిస్తున్నానని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నా జీవితం తెరిచిన పుస్తకం అని, ప్రజల పక్షాన నికార్సుగా నిటారుగా కొట్లాడడం మాత్రమే తెలుసని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన అనుభవం రపజా సమస్యల పరిష్కారానికి ఉపయోగపడుతుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు8. అవినీతి రహిత పాలన అందించడమే నా ధ్యేయం అని, కష్టకాలంలో పార్టీకి పని చేసిన ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టుకుని చూసుకుంటానని అన్నారు. బిఆర్ఎస్ అవినీతి కుటుంబ పాలనను గద్దె దించాలని ప్రజలు నిర్ణయించుకున్నారని, కరీంనగర్‌లో గంగుల కమలాకర్ అధికార బలంతో కొంత మంది బకాసురులను తయారు చేశాడని, మంత్రి అండదండలతో గత పది సంవత్సరాలుగా వారు అందినంత దోచుకున్నారని నరేందర్ రెడ్డి ధ్వజ మెత్తారు గంగుల అవినీతి పాలనకు వంద రోజులలో చరమ గీతం పాడుతామని నరేందర్ రెడ్డి అన్నారు. అన్ని శాఖలలో కాంట్రాక్ట్, అవుట్ సోర్స్ ఉద్యోగుల రెగ్యులరైజ్ వీటన్నిటికి పరిష్కారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం వల్లనే సాధ్యమని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి, దన్న సింగ్, పొరండ్ల రమేష్, కుర్ర పోచయ్య, మెతుకు కాంతయ్య, పెద్దిగారి తిరుపతి, జీడీ రమేష్, చంద్రయ్య గౌడ్, షేక్ శేహెన్ష, మహమ్మద్ భారీ, ముక్క భాస్కర్, మామిడి సత్యనారాయణ రెడ్డి, మిరాజ్, కీర్తి కుమార్, రాజ్‌కుమార్, నదీమ్, ఇమ్రాన్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## అల్ఫోర్స్‌లో వేడుకగా శ్రీమహాలక్ష్మీ హోమం, కుంకుమ పూజ



**కరీంనగర్ కల్చరల్ ప్రభాతవార్త** అల్ఫోర్స్ విద్యా సంస్థలు అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో శ్రీ విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి శ్రీ మహాలక్ష్మీ హోమం, కుంకుమ పూజను వేదమానంరతాల మధ్య శ్రీ మహాలక్ష్మీ, మాతకు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించి జ్యోతిప్రజ్వలన చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీ మహాలక్ష్మీ హోమం చేయడం వలన లోకం సుభిక్షంగా ఉంటుందని, సుఖ సంతోషాలు కలుగుతాయని అన్నారు. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా వేదబ్రహ్మణుల సలహాలు, సూచనలు పాటిస్తూ నవరాత్రుల్లో స్వామివారికి ప్రీతికరమైన పూజలను చేస్తున్నామని తెలుపుతూ ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో నియమనిబంధనలు పాటించి, ముక్తికి మార్గాన్ని పొందాలని కోరారు. నవరాత్రోత్సవాల సందర్భంగా శుక్రవారం మహా లక్ష్మీమాత పూజను వివిధ ద్రవ్యాలతో ఆచరించి ఆ అమ్మవారి ఆశీస్సులు లోకం మీద ఉండాలని ఘనంగా నిర్వహించడం జరిగిందని చెప్పారు. కుంకుమ పూజలో భాగంగా ఉపాధ్యాయురాళ్ళు దేవిశ్లోకాలను పఠించి భక్తి భావాన్ని, అధ్యాత్మిక వాతావరణన్ని పెంపొందించారు. వివిధ క్యాంపస్‌లకు చెందిన ప్రిన్సి పాల్స్, సుమారు 200 మంది సూవాసినిలు అధిక సంఖ్యలో సామూ హికంగా నిర్వహించారు. పూజానంతరం తీర్థప్రసాదాలను వితరణ చేసి అన్నదానం చేశారు.

## శాస్త్రోక్తంగా కుంకుమ పూజలు



**కరీంనగర్ కల్చరల్ ప్రభాతవార్త** కరీంనగర్ పట్టణంలోని గణేష్ నగర్‌లోని వినాయక టవర్స్ లో నెలకొల్పిన విఘ్నేశ్వర స్వామి మండపంలో శుక్రవారం కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అపార్మెంట్‌లోని కుటుంబ సభ్యులు మహిళలు పాల్గొని, స్వామివారిని ఘనంగా కొలిచారు. ఈ సందర్భంగా బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు డాక్టర్ పోతుగంటి సుజాత రెడ్డి మాట్లాడుతూ.. ప్రకృతితో మమేకమై కొలిచే పండుగ వినాయక చవితి అని, ఎటువంటి జీవహింస లేకుండా 9 రోజులు లక్షల మందికి ఉపాధి కల్పిస్తూ అందరిని ఐక్యంగా ఉంచే పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సుమ రెడ్డి, శ్వేత రెడ్డి, రమ రెడ్డి, మంజుల రెడ్డి, విజయ రెడ్డి, కళ్యాణి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# సిబిసిఎస్ నేషనల్ సమ్మిట్ నేషనల్ స్కిల్ ఎక్స్‌పోలో పారమిత ప్రాజెక్ట్ ప్రదర్శన



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు శుభ శ్రీ సాహు 10వ తరగతి, శ్రీయాస్ జె 9వ తరగతి సిబిఎస్‌సి(సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్) నేషనల్ సమ్మిట్ సందర్భంగా నిర్వహించబడిన నేషనల్ స్కిల్ ఎక్స్‌పోలో వారి ప్రాజెక్ట్ అగ్రికల్చర్ ఎకో ఫ్రెండ్లీ అగ్రో మెషిన్‌ను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనను సెంట్రల్ బోర్డు ఆఫ్ సెండరీ ఎడ్యుకేషన్, న్యూఢిల్లీ 19 నుండి 20 సెప్టెంబర్ 2023 వరకు అగ్రికల్చర్ సైన్స్ కాంప్లెక్స్, న్యూఢిల్లీలో నిర్వహించబబడింది. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 51 అత్యుత్తమ ప్రదర్శనలు ఈ ప్రదర్శనకు ఆహ్వానించబడగా తెలంగాణ నుండి ఈ ప్రదర్శనకు ఎంపికైన ఏకైక ప్రాజెక్ట్ పారమిత పఠశాలకు చెందినది కావడం గమనార్హం. ఈ సందర్భంగా నేషనల్ స్కిల్ ఎక్స్‌పోలో ప్రాజెక్ట్‌ను ప్రదర్శించి అందరి మన్నలను పొందిన శుభశ్రీ, శ్రీయాస్‌లను, గైడ్ టీచర్ లలిత్ మోహన్ సాహులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, వియుఎం ప్రసాద్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహాతా, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యారంగ అభివృద్ధిలో కరీంనగర్ పట్ల కేసీఆర్ నిర్లక్ష్యం

**-ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి**

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి, కేసీఆర్‌కి ఉపరినిచ్చిన కరీంనగర్ జిల్లా పట్ల సీఎం కేసీఆర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి అన్నారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షుడు రామరాపు వెంకటేష్ అధ్యక్షతన బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా కసిరెడ్డి మణికంఠ రెడ్డి మాట్లాడుతూ.. కరీంనగర్ జిల్లాలో ఉన్న శాతవాహన యూనివర్సిటీని అభివృద్ధి చేయకుండా, సమస్యలు పరిష్కరించకుండా, జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయకుండా వివక్ష చూపిస్తున్నారని, మెగా డీఎస్సీ నిర్వహించలేని ప్రభుత్వం రాష్ట్రంలో ఉండటం సిగ్గుచేటని, ఎన్నికల్లో విద్యారంగం పట్ల ఇచ్చిన హామీలు అమలు చేయని కేసీఆర్ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో తరిమికొట్టి, ఓట్ల కోసం ఇంటింటి వచ్చే బిఆర్ఎస్ నాయకులను విద్యార్థులు నిలదీయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్, జిల్లా ఆఫీస్ బేరర్స్ మామిడిపల్లి హేమంత్, కేశబోయిన రాము యాదవ్, నునవత్ శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.



# విఘ్నేశ్వరుని ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలి

**- వినాయక మండపాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**
విఘ్నేశ్వరుని ఆశీస్సులతో రాష్ట్రంలోని రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. జమ్మికుంట విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జమ్మికుంట మండలం లోని నగరం, నాగారం, పాపక్కపల్లి, వెంకటేశ్వరపల్లి, బిజిగిరి షరీఫ్, కోరపల్లి, విలాసాగర్ తో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను శుక్రవారం ఆయన దర్శించుకున్నారు. నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేందుకు ప్రతి మండపం వద్ద తన వంతు ఆర్థిక చేయూతగా రూ. 5వేలను మండపాల నిర్వహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ సిఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉన్నారని, ఆ విఘ్ను శ్వరుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తూ రాష్ట్రాన్ని దేశంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో మొదటి స్థానంలో నిలిపారని గుర్తు చేశారు. పోలీస్, విద్యుత్, మున్సిపల్ శాఖల అధికారుల సూచనలు పాటిస్తూ నవరాత్రి ఉత్సవాలను అంగరంగ



వైభవంగా నిర్వహించుకోవాలని వినాయక మండపాల నిర్వాహకులు సూచించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, యూత్ కమిటి సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వినాయక మండపాల నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## చేనేత కార్మికుల కొరకు ప్రత్యేక వైద్య శిబిరం

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**




జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామంలో గల వావిలాల ఖాదీ గ్రామోద్యోగ ప్రతిష్టాన్ బండారిలో గల చేనేత కార్మికుల కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సన జవేరియా ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం ఎన్‌సిడి క్యాంప్ నిర్వహించారు. ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతిస్థాన్ బండారిలో గల 60 మంది చేనేత కార్మికులకు ఆరోగ్య పరీక్షలు ఎన్‌సిడి పరీక్షలు నిర్వహించడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ డిసిజెస్ మీద, కండ్ల కలక వ్యాధీ మీద, డ్రై డే మీద అవగాహన కల్పించారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న చేనేత కార్మికులకు మందులు అందజేశారు. అలాగే ప్రతి నెల 24న జరిగే టిబి నిక్షయ్ దివాస్ సందర్భంగా టిబి మీద అవగాహన ర్యాలీ చేపట్టారు. ఇప్పటి వరకు జమ్మికుంట మండలంలోని కొత్తపల్లి చేనేత సహకారం సంఘం, జమ్మికుంట పట్టణంలోని చేనేత సహకార సంఘంలో వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో వావిలాల గ్రామ సర్పంచ్ జక్కని శ్రీలత సత్యం, ఎంపిటిసి మర్రి మల్లేశం, ఖాదీ గ్రామోద్యోగు ప్రతిస్థాన్ బండారి మేనేజర్ నాగమల్ల శ్రీనివాస్, ఎన్‌సిడి స్టాఫ్ నర్స్ స్వప్న, ఆరోగ్య శాఖ సిబ్బంది సరస్వతి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

**-మున్సిపల్ కార్మికుల నిరసన ర్యాలీ..**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**
కార్మిక సంఘాల జేఏసి పిలుపు మేరకు జమ్మికుంట మున్సిపాలిటీ కార్మికులు జమ్మికుంట పట్టణంలో శుక్రవారం సమాన పనికి, సమాన వేతనం చెల్లించాలని కోరుతూ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 10-20 సంవత్సరాల నుండి పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని నల్లబ్యాడ్జీలతో తమ విధులను నిర్వర్తిస్తూ శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు దొడ్డ రాజేందర్, దూడపాక స్వామి, కామెడి సదాశివ రెడ్డి, వడ్లూరి సరోజన, గుల్లి సరోజన, దొడ్డ రత్నాకర్, జక్కే కరుణాకర్, తోడి ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




సమాన పనికి, సమాన వేతనం చెల్లించాలని

# ఆశీర్వదించండి.... రెట్టింపైన అభివృద్ధి జరిపిస్తా

**- ఎమ్మెల్యే సుంకె రవి శంకర్**

**మల్యాల, ప్రభాత వార్త:**



తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి ఆకాంక్షించిన సిఎం కేసీఆర్ నాయకత్వంలో ఇప్పటి వరకు దేశంలోనే ఎక్కడ లేని విధంగా రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో ఉందని, తనకు రాబోయే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించితే రెట్టింపైన అభివృద్ధి జరుగుతుందని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ అన్నారు. శుక్రవారం నూకపల్లిలోని న్యాక్ లో ఎస్‌సి కార్పొరేషన్ ఆధ్వర్యంలో మల్యాలలో శిక్షణ పొందిన 60 మంది మహిళలకు కుట్టు మిషన్లను ఆయన పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధితో పాటు అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తుందని, మహిళాభివృద్ధి కోసం శిక్షణను ఇప్పించి వారికి సర్టిఫికేట్లతో పాటు కుట్టు మిషన్లను అందజేయడం జరిగిందన్నారు. తనకు రెండవ సారి అవకాశం కల్పిస్తే ఇప్పటి కంటే రెట్టింపు స్థాయిలో అభివృద్ధి జరిపి చూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, బిఆర్ఎస్ అధ్యక్షులు జనగం శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ మధుసూదన్ రావు, ముత్యంపేట సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, మార్కెట్ కమిటి ఉపాధ్యక్షులు ఆసం శివ కుమార్, మారంపల్లి నారాయణ, శనిగరపు తిరుపతి, నూకపల్లి నాక్ ఏడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**- వార్త కథనంతో స్పందించిన అధికారులు**

కుట్టు శిక్షణ అందించి మహిళలకు మిషన్లు ఇవ్వరా....?? అనే శీర్షికన గత నెలలో వార్తదినపత్రికలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. రెండేళ్ళ క్రితం మల్యాల హైస్కూల్ లో ఎస్‌సి కార్పొరేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ తరగతులను నిర్వహించినప్పటికి వారికి ఎలాంటి శిక్షణ సర్టిఫికేట్లు కుట్టు మిషన్లు అందజేయకపోవడం పై కథనం రావడంతో, స్పందించిన స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు కుట్టుమిషన్ల పంపిణీ పై దృష్టి సారించి పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీంతో మహిళలు వార్తకు అభినందనలు తెలిపారు.

## వేస్ట్ టూ వండర్ కాంపిటీషన్ లాంచ్ చేసిన మున్సిపల్ కమీషనర్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



వేస్ట్ టూ వండర్ కాంపిటీషన్ ను జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాస్ లాంచ్ చేశారు. పట్టణ ప్రజలకు, యువతకు స్కూల్ పిల్లలకు 23 నుండి 28 వరకు వేస్ట్ టూ వండర్ (చెత్త నుండి నూతన వస్తువును తయారు చేయడం) కార్యక్రమం యొక్క రిజిస్ట్రేషన్ కలదు. ఈ కాంపిటీషన్ లో పాల్గొనే వారు మీ యొక్క పేర్లను మున్సిపల్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. 30న మీరు వేస్ట్ నుండి తయారు చేసిన వస్తువులను ప్రదర్శించవలసి ఉంటుందని అన్నారు. ప్రదర్శన అనంతరం విజేతలను ప్రకటిస్తూ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ భూపాల్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వాణి, జూనియర్ అసిస్టెంట్స్, వార్డ్ ఆఫీసర్స్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు రెండో విడతలో దళిత జర్నలిస్టులకు అవకాశం

**మల్యాల, ప్రభాత వార్త:**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బంధు పథకం రెండవ విడతలో దళిత జర్నలిస్టులందరికి అవకాశం కల్పించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ప్రభుత్వ కార్యదర్శి రాహుల్ బొజ్జ తెలిపినట్లు తెలంగాణ ఎస్‌సి, ఎస్‌టి వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కట్కూరి మల్లేశం తెలిపారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్రంలోని ఎస్‌సి, ఎస్‌టి జర్నలిస్టుందరికి దళిత బంధు అమలు చేయాలని ప్రతి నియోజకవర్గంలో 50 నుండి 100 వరకు ఎస్‌సి, ఎస్‌టి జర్నలిస్టులు ఉన్నారని వీరంతా ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారని, దళిత జర్నలిస్టులు ఆదుకోవాలని కోరుతూ ఆయనకు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన రాహుల్ బొజ్జ సిఎం కూడా దళిత జర్నలిస్టుల పట్ల సానుకూలంగా ఉన్నారని, త్వరలో రెండో విడత దళిత బంధులో దళిత జర్నలిస్టులకు అవకాశం కల్పించేందుకు వీలుగా ఆయా జిల్లా కలెక్టర్లకు ఎస్‌సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తామని ప్రభుత్వ కార్యదర్శి



రాహుల్ బొజ్జ హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

# అంగన్‌వాడీ సిబ్బందికి సౌండ్ బాక్స్ సెట్ అందజేత

**మల్యాల, ప్రభాత వార్త:**
మల్యాల మండల కేంద్రంలో నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బందికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం సౌండ్ బాక్స్ ను అందజేశారు. ఈ మేరకు అట్టి మైక్ సెట్ ను శుక్రవారం మాజీ జడ్‌పిటిసి దారం ఆదిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు అంగన్‌వాడీ సిబ్బందికి అందజేశారు. ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఎస్‌సి సెల్ మండల అధ్యక్షులు శని గరపు తిరుపతి, తాళ్ళ హరి నాథ్, దూడం రామాంజనేయులు, కటకం వినయ్, రాజలింగం, మల్యాల రవీందర్ పాల్గొన్నారు.



# 11వ డివిజన్‌లో బస్తీ నిద్ర, ప్రజా అంకిత యాత్ర

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 11వ డివిజన్‌లో గురువారం రాత్రి రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ బస్తీ నిద్ర చేపట్టారు. శుక్రవారం ఉదయం డివిజన్‌లో ప్రజా అంకిత యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను అప్యాయంగా పలకరించుకుంటూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారం కోసం అధికారులను ఆదేశించారు. సిఎం కెసిఆర్ ప్రవేశ పెట్టి సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అన్న విషయాన్ని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తమ డివిజన్‌కు వచ్చిన ఎమ్మెల్యే చందర్‌కు ప్రజలంతా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 60 ఏళ్ల పాలించిన కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ది ఏమీ లేదని, వారి అసమర్థ పాలన మూలంగానే ప్రజలకు ఇన్ని ఇబ్బందులు, కష్టాలు ఏర్పడ్డాయని అన్నారు. ప్రజలను ఏనాడూ పట్టించుకోని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కల్లబొల్లి మాటలతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మభ్య పెడుతుందని అన్నారు. భస్మసుర హస్తాన్ని నెత్తిన పెట్టుకుంటే బూడిద మిగలడం గ్యారెంటీ అని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకుపోతుందని అన్నారు. బిఆర్ఎస్‌కు మూడవ సారి అధికారం కల్పించాలని, కెసిఆర్‌ను హ్యాట్రిక్ సిఎంగా చేయాలని, రామగుండంలో తనకు మరో అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు కల్వచర్ల క్రిష్ణవేణి, కో ఆప్షన్ మెంబర్ చెరుకు బుచ్చిరెడ్డి, నాయకులు తోడేటి శంకర్ గౌడ్, బొడ్డు రవీందర్, పర్లపల్లి రవి, నారాయణదాసు మారుతి, అచ్చ వేణు తదితరులున్నారు.

# కాంట్రాక్టు కార్మికుల పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

కాంట్రాక్టు కార్మికుల పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎఐటియుసి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం అధికారులకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జీవో 22 ప్రకారం కాంట్రాక్టు కార్మికులందరికీ జీతాలు అమలు చేయాలని, ఉత్పత్తి, ఉత్పాదకతలో కీలక పాత్ర వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులకు బోనస్ ఇవ్వాలని, కాంట్రాక్టు కార్మికుల కుటుంబ సభ్యులకు సింగరేణి ఆసుపత్రిలో ఉచిత మెడికల్ సౌకర్యం కల్పించాలని, నర్స రీ, సులబ్ వర్కర్లకు కనీస వేతనాలు, ఈపిఎఫ్ అమలు చేయాలని, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు ఫ్రీ మెడికల్, ఫ్రీ యూనిఫారం యాజమాన్యం ఇవ్వాలని, కాంట్రాక్టు కార్మికులకు క్యాంటీన్ సౌకర్యం కల్పించాలని, ఫెడ్ హాలీడేస్ ఆర్థిక సెలవులు, బెల్ట్ క్లీనింగ్ సెల్ఫీలింగ్ కార్మికులకు స్కిల్ వేతనాలు అమలు చేయాలని, తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



కార్యక్రమంలో నాయకులు రాజారత్నం, ప్రకాష్, సురేష్, శ్యాంసన్, సాంబ శివ రావు, శంకర్, కొప్పుల రాజేష్, రామస్వామి, సురేష్, రాజు, లక్ష్మి, శ్రీకాంత్ తదితరులున్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలను చెల్లించాలి

**- ఎఐటియుసి జిల్లా సెక్రటరీ కడారి సునీల్**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



మధ్యాహ్న భోజన వంట కార్మికులకు పెంచిన వేతనాలను పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మె మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా జనరల్ సెక్రటరీ కడారి సునీల్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన వర్కర్ల సమ్మె ఎఐటియుసి ఆధ్వర్యంలో జరుగుతుండగా, సమ్మెకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంతటి అన్నయ్య గౌడ్, కదంబాపూర్ తాజా మాజీ సర్పంచ్‌లు కోడం అజయ్, కోడం సురేఖలు సమ్మె శిబిరాన్ని సందర్శించి, మద్దతు తెలియజేస్తూ మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెతో, మధ్యాహ్న భోజనం లేక, సర్కారు బడులల్లో పేద విద్యార్థులు అవస్థలు పడుతున్నారని, వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని, సమస్యలను పరిష్కరించి, సమ్మెను విరమింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా కార్మికులకు రావాల్సిన బిల్లులు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలు ఇంత వరకు అమలు చేయకుండా కేవలం జీవోలకే పరిమితం అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు రోజుల నుంచి సమ్మె చేస్తుంటే ప్రభుత్వం కళ్లకు కనబడటం లేదా, సర్కారులో మధ్యాహ్న భోజనం లేక పేద విద్యార్థులు అల్లాడుతూ ఉంటే ప్రభుత్వం ఏం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు తోడేటి లావణ్య, లీలావతి, రాజశ్రీ, రత్నమాల, చంద్రకళ, కనకలక్ష్మి, హలీమా, శారద, విజయ, సాయి శృతి, శశికళ తదితరులున్నారు.

## భారీ యంత్రాలను ప్రారంభించిన ఆర్జీ 3 జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 3 బేస్ వర్క్‌షాప్‌లో నూతనంగా కొనుగోలు చేసిన బిఇఎంఎల్ కంపెనీ ద్వారా తయారు చేయబడిన 2 వాటర్ స్ప్రింక్లర్‌లను, డీజిల్ బూజర్‌లను శుక్రవారం ఏరియా జిఎం ఎన్.సుధాకర్ రావు శుక్రవారం ప్రత్యేక పూజలను నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓసిపి 1 ఉపరితల గని నందు 28వేల లీటర్ల సామర్థ్యం గల 2 వాటర్ స్ప్రింక్లర్లను, 10వేల లీటర్ల గల డీజిల్ బూజర్‌లను ప్రారంభిచుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ యొక్క కొత్త యంత్రాలను పూర్తిగా సద్వినియోగ పరుచుకొని గనికి నిర్దేశించిన లక్ష్యాన్ని, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని అన్నారు. ఓసిపి 1 పీవో రాధాక్రిష్ణ మాట్లాడుతూ ఓసిపి 1లొ అన్ని యూనియన్ నాయకులు కలిసి పని చేసే సాంప్రదాయం సింగరేణి మొత్తానికే ఆదర్శం అని అన్నారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఆర్జీ 3 ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య, అధికారులు ఎలిషా, వెంకట రమణ, ఉదయ్ హరిజన్, శ్రీనివాస్, అజీజ్, ఐ.శ్రీనివాస్, రఘువరణ్, యూనియన్ నాయకులు డిటి రావు, కొమ్ము మధునయ్య, గడ్డం తిరుపతి, విజయ్ కుమార్, వేణుగోపాల్, అధికారులు సునీల్ ప్రసాద్, సాయికృష్ణ, నాయకులు దామోదర్, కిషన్ రెడ్డి, మల్లయ్య, భద్రాచలం తదితరులున్నారు.

## బిఆర్ఎస్‌లో కాంగ్రెస్ నాయకుల చేరికలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 11వ డివిజన్‌లో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేపట్టిన ప్రజా అంకిత యాత్ర సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు బొడ్డు రవీందర్ ఆధ్వర్యంలో 12వ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంజిబాబు, మేడి సంజీవ్, మేడి సతీష్, చిక్కుడు సదానందం, శ్రీనివాస్, సంపత్‌తోపాటు పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే చందర్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులయ్యే బిఆర్ఎస్ పార్టీలో వివిధ పార్టీల నుంచి భారీగా చేరుతున్నారని అన్నారు.

# పెద్దపల్లి వార్త

## ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 11వ డివిజన్‌లో శ్రీరామ యూత్ గణేష్ మండప ప్రహరీ నిర్మాణానికి శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ భూమి పూజ చేసి, పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్‌లో ప్రతి డివిజన్‌ను సుందరంగా తీర్చిదిద్దేందుకు కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే రూ.15లక్షల నిధులతో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, నాయకులు తోడేటి శంకర్ గౌడ్, వడ్డెపల్లి క్రాంతి, ఈదునూరి నర్సింగ్ తదితరులున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయుష్మాన్‌భవ ప్రారంభం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ భవ మేళా కార్యక్రమాన్ని ఎంపిపి బాలాజీ రావు, ఆసుపత్రి వైద్యురాలు, సూపరింటెండెంట్ రమాదేవి ప్రారంభించి మాట్లాడారు. గ్రామాలు, పట్టణాలు తేడా లేకుండా అందరికీ మంచి వైద్యాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో ఆయుష్మాన్ భవ కార్యక్రమాలు చేపడుతున్నామని, అందులో భాగంగా ఆయుష్మాన్ మేళాలో ఇమ్యూనైజేషన్, ఎన్‌సిపి, స్క్రీనింగ్, టిబి, స్త్రీ, శిశు సంబంధిత వ్యాధులు, గుండె, క్యాన్సర్, వంటి మొదలైన వ్యాధుల పట్ల అందరూ అవగాహన పెంచుకోవడం ద్వారా ఆరోగ్య భారతావనిని నిర్మించుకోవడం సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని సన్నిధిలో సామూహిక కుంకుమ పూజలు

**- పాల్గొన్న ఏరియా సేవా అధ్యక్షురాలు మాలతి సూర్యనారాయణ**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



వినాయక నవ రాత్రులను పురస్కరిం చుకొని శుక్రవారం సింగరేణి ఆర్జీ 2 ఏరియా యైటింక్లయిన్ కాలనీలోని బంగ్లా ఏరియాలో ఏర్పాటు చేసిన గణనాథుని సన్నిధిలో ఏరియా సేవా అధ్యక్షురాలు మాలతి సూర్యనారాయణ సామూహిక కుంకుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు శ్రీ జగన్నాథచార్యులు శాస్త్రోక్తంగా కుంకుమ పూజ కార్యక్రమాలు నిర్వహించి, ఈ కుంకుమ పూజా మహ త్యాన్ని మహిళలకు వివరించి, శ్రీ లక్ష్మీ దేవీ కృపాకటాక్షలు భక్తులపై ఉండాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పద్మ వెంకటేశ్వర్లు, సుజాత రాజేంద్ర ప్రసాద్, విజయ చంద్రశేఖర్, ప్రభా హరినారాయణ, హారతి, మాధవి, దేవీ తదితరులున్నారు.

# మహిళలకు రక్తహీనతపై అవగాహన అవసరం

**- గౌతమి ఫౌండేషన్ చైర్మెన్ డా. గౌతమిరెడ్డి**

రామడుగు ప్రభాతవార్త:

మహిళలకు రక్తహీనతపై అవగాహాన తప్పని సరిగా పెంచుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవవాలని గౌతమి ఫౌండేషన్ చైర్మెన్ డా. గౌతమిరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కొక్కెరకుంట గ్రామంలో శుక్రవారం రైజింగ్ సన్ యూత్‌క్లబ్ అద్వర్యంలో ఉచిత కర్త నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్బంగా గౌతమి ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ జి. గౌతమిరెడ్డి మాట్లాడుతూ ఫౌండేషన్ ఆద్వర్యంలో ఆరంభ్ అనే కార్యక్రమం ద్వారా మొబైల్ అనిమీయా వ్యాన్‌ను ఏర్పాటు చేసి ఉచితంగా రక్తహీనత పరీక్షను నిర్వహించి వారికి అవసరమైన మందులను ఫౌండేషన్ ఆద్వర్యంలో అందిస్తున్నామని అన్నారు. అనీమియా వ్యాను ప్రతి రోజు జల్లాలోని ఏదైనా ఒక ప్రాంతంలో మహిళలకు ఉచితంగా రక్త పరీక్షను నిర్వహించి తొమ్మిది గ్రాముల కన్నా తక్కువ రక్తం ఉన్నవారికి నెలరోజుల వరకు సరిపోయే ఐరన్ మాత్రలను గౌతమి ఫౌండేషన్ ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని కనీసం 10,000 మంది మహిళలకు మొబైల్ అనీమియా వ్యాను ద్వారా నిర్ధారణ పరీక్షలు నిర్వహించి దాని నివారణకై కృషి చేసేందుకు గౌతమి ఫౌండేషన్ పనిచేస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని మహిళలుఅందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉమ్మెంతుల అభిషేక్ రెడ్డి, జాతీయ యువజన అవార్డుగ్రహీత ఎ. కిరణ్ కుమార్, రైజింగ్ సన్ యూత్ క్లబ్‌అధ్యక్షులు గజ్జెల అశోక్, అంగన్‌వాడి సిబ్బంది బత్తిని కనకలక్ష్మి, గజ్జెల అంజలి, క్లబ్ బాధ్యులు జేరిపోతుల మహేష్, గజ్జెల నవీన్‌కుమార్, వెంకటేష్, అజయ్, సతీష్, ఫౌండేషన్ సిబ్బంది, ల్యామ్ టెక్నిషియన్ యల్. గంగాధర్, స్క్రీనింగ్ టెస్టు ఇంచార్జీ నాగం రమేష్, తదితరులు పాల్గోన్నారు.



# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

రామడుగు ప్రభాతవార్త:

మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలోని మార్కెట్ యార్డులో 1 కోటి 57 లక్షల రూపాయలతో చెపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే రవిశంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు రైతులు వ్యవసాయానికి పెట్టుబడి కోసం అప్పులు చేసేవారని, కాని తెలంగాణ ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుల సంక్షేమం కోసం రైతుబందు రైతుబీమా పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కలిగేటి కవిత లక్ష్మణ్, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ మామిడి తిరుపతి, వైస్ చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండలఅద్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి, డైరెక్టర్లు నాయకులు పాల్గోన్నారు.



# చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్ చారిత్రత్మక నిర్ణయం

చొప్పదండి ప్రభాతవార్త:



దేశ ప్రధాని నరేంద్రమోడి చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడం చరిత్రాత్మక నిర్ణయమని పట్టణ 8వ వార్డు కౌన్సిలర్ రాజన్నల ప్రణీత రాజుఅన్నారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ గతంలో మహిళా బిల్లు ప్రవేశపెట్టాలని గత ప్రభుత్వాలను కోరిన ఆ ప్రభుత్వాలు పెడచెవిన పెట్టాయనిఅన్నారు. మోడి మహిళలకు సరైన గుర్తింపును ఇచ్చి సమాజంలో వారు కూడా ఎదుగాలనే ఉద్దేశంతో 33% బిల్లును కేంద్ర కేబినేట్‌లో ప్రవేశపెట్టి ఆమోదింపజేయడం హర్షనియమని మోడి సేవలను కొనియాడారు. ఎమ్మెల్సీ కవిత మహిళా బిల్లుపై మాట్లాడలేదని స్వంత పార్టీలో ఏ ఒక్క కమిటిలో మహిళలకు స్థానం ఇవ్వని బిఆర్ఎస్ పార్టీ అసలు రంగు బయటపడుతుందనిఆరోపించారు.

# నేడు గురుకుల స్పాట్ అడ్మిషన్లు

చొప్పదండి ప్రభాతవార్త:



సాంఘిక సంక్షేమశాఖ గురుకుల కళాశాలలో ప్రవేశం పరీక్ష ఉత్తీర్ణత సాధించి ప్రవేశ పొందని విద్యార్థుల కోసం ఈ నెల 23న స్పాట్ అడ్మిషన్‌లను నిర్వహిస్తున్నట్లు చొప్పదండి సాంఘిక సంక్షేమశాఖ గురుకుల కళాశాల బాలికల ప్రిన్సిపాల్ ఎల్ స్వాతి తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో 5 నుండి 9వ తరగతి వరకు గురుకులంలో ప్రవేశం పొందేందుకు ప్రవేశ పరీక్ష రాసి ఉత్తీర్ణత పొందిగురుకులంలో ప్రవేశం పొందని వారికోసం మాత్రమే ఈ స్పాట్ ఆడ్మిషన్‌లను కరీంనగర్ సమీపంలోని చింతకుంట, సాంఘిక సంక్షేమశాఖ గురుకుల కళాశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

**- ఎంపిపి చిలుక రవీందర్**

చొప్పదండి ప్రభాతవార్త:



గర్భిణీస్త్రీలు పుట్టిన పిల్లలు పౌష్టికాహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఎంపిపి చిలుక రవీందర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమాదేవి అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని పెద్దకుర్మపల్లి గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో గంగాధర ఐసిడిఎస్ ఆద్వర్యంలో నిర్వహించిన పోషణమాసం సందర్బంగా మాట్లాడారు. పుట్టిన బిడ్డకు 2 సంవత్సరాల వరకు తల్లిపాలను పట్టాలని సూచించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తొట్ల గంగమల్లయ్య, ఎంపిటిసి కూకట్ల తిరుపతి, ఉపసర్పంచ్ మావురపు దామోదర్ రెడ్డి, వార్డు సభ్యులు రేష్మా విద్యాకమిటి చైర్మెన్‌మల్లికార్జున్ రెడ్డి,ఎఇఒ రాజశేఖర్, కార్యదర్శి ఎలిగేటి పద్మవతి, విఒఏ బాగ్యలక్ష్మి, అంగన్‌వాడి ఉపాధ్యాయులు సుజాత, పద్మ దేవి, ఆశా వర్కర్లు గర్భిణీస్త్రీలు బాలింతలు తల్లులు పాల్గోన్నారు.

# మరిమడ్లలో క్షుద్రపూజల కలకలం..

**-భయాందోళనలకు గురవుతున్నా స్థానికులు**

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో క్షుద్ర పూజలు కలకలం రేపింది. శుక్రవారం తెల్లవారు జామున గ్రామ శివారులో గల ప్రధాన రహదారి పై గుర్తుతెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు చేయడంతో, ఆ రహదారి పై వెళ్లుతున్న వాహనదారులు, ప్రజలు భయాందోళన చెందారు. ఈలాంటి వాటిని అరికట్టి, మరో మారు ఇలాంటి సంఘటలను చోటు చేసుకోకుండా పోలీస్‌లు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# చొప్పదండి వార్త



# వినాయకునికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే సుంకె

గంగాధర ప్రభాతవార్త:



చొప్పదండి నియోజక వర్గం గంగాధర మండలంలోని బూర్గుపల్లి తన స్వగ్రామంలో చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ కుటుంబ సమేతంగా వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండప అర్చకులు ఘన స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. టిఆర్ఎస్ నాయకులు సన్మానించారు.

# ఉచిత వైద్య శిభిరానికి విశేష స్పందన

గంగాధర ప్రభాతవార్త:



గంగాధర మండలంలోని కాచిరెడ్డిపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిభిరానికి విశేష స్పందన వచ్చిందని సర్పంచ్ జోగు లక్ష్మిరాజం అన్నారు. గ్రామంలోని 105 మందికి బిపి షుగర్ వైద్య పరిక్షలు నిర్వహించి మందులు పంపిణి చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలోగంగాధర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రియాంక సూపర్ వైజర్ జాకీర్ హుస్సెన్, ఎఎన్ఎం కరుణ, ఆశా తదితరులుపాల్గోన్నారు.

# నేడు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణి ఈనెల 23న శనివారం నిర్వహిస్తున్నట్లు మండల తహసీల్దార్ జక్కని నరేందర్ తెలిపారు. చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ ముఖ్యఅథితిగా హాజరై ఈ చెక్కులను పంపిణి చేస్తారని అన్నారు. ఉదయం 11 గంటలకు లబ్దిదారులు హాజరు కావాలని కోరారు.

# మృతురాలి కుటుంబానికి చేయూత

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన మొదుంపల్లి పద్మ ఇటీవల మరణించడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి బిజేపి సీనియర్ నాయకులు సింగిరెడ్డి భూంరెడ్డి చేయూతనందించారు. ఈ మేరకు 25 కిలోల బియ్యం బ్యాగును మృతురాలి కుటుంబానికిఅందజేశారు. ఈ కార్యక్రమంలో బిజేవైఎం మండల అద్యక్షులు మొగిలి మహేష్, నాయకులు ఒల్లోజి వెంకటస్వామి, శ్రీనివాస్, అంజయ్య, తదితరులు పాల్గోన్నారు.

వేములవాడ వార్త

# సహకార బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**- టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు**

చందుర్తి, ప్రభాతవార్త.

సహకార బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని, రైతుల సంక్షేమమే కేంద్ర సహకార బ్యాంక్ లక్ష్యమని టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కెడిసిసిబి బ్యాంక్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు, వినియోగదారులకు మరిన్ని సేవలు అందించేందుకు చందుర్తి మండల కేంద్రంలో నూతన బ్యాంక్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ బ్యాంక్ ద్వారా ముఖ్యంగా రైతులకు పూర్తి స్థాయిలో సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. రైతులకు వ్యవసాయ రుణాలు, దీర్ఘకాలిక రుణాలు, పాడి, పరిశ్రమ, కోళ్ల పరిశ్రమతోపాటు అన్ని రంగాలకు రుణాలను అందజేసి ఆదుకుంటుందని అన్నారు. కెడిసిసి బ్యాంక్ ద్వారా విదేశాలకు వెళ్లి ఉన్నత విద్య కోసం 600 మంది విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని అన్నారు. తెలటంగాణ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుంటే, ఇందుకు తమ బ్యాంక్ కూడా కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణలో ఉద్యోగాలు అది .కంగా వస్తున్నాయని, తమ సహకార బ్యాంక్ ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. 8వేల మందికి సహకార బ్యాంక్‌లో ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. రిజర్వ్ బ్యాంక్ నిబంధనలు విధించడంతో తమ బ్యాంక్‌కు కొంత ఇబ్బంది కలుగుతుందని అన్నారు. అయినప్పటికీ వాటన్నింటిని అధిగమించి ముందుకు వెళ్లడం జరుగుతుందని అన్నారు. వ్యాపార రంగానికి కోటి రూపాయల వరకు రుణాలను ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఆర్థిక పరిపుష్టి సాధించడమే తమ ధ్యేయమని అన్నారు. మహిళలకు 8వేల సంఘాలకు రుణాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాక ముందుకు 1300 కోట్ల ఉన్న వ్యాపారం ఇప్పుడు 6వేల కోట్లకు వెళ్లిందని అన్నారు. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 40వేల కోట్ల వ్యాపారం జరుగుతుందని అన్నారు. మండలాల్లో ఉన్న బ్యాంక్ సేవలు గ్రామాల్లో కూడా విస్తరింపజేస్తామని అన్నారు. గూగుల్ పే, యుపిఐ, ఫోన్ పే ద్వారా సేవలంది స్తామని అన్నారు. సహకార బ్యాంక్ ద్వారా 250 రకాల సేవలు అందుబాటులో ఉన్నా యని అన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు అందజేస్తున్నామని అన్నారు. మా స్వప్నం గ్రామీణ సౌభాగ్యం అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. కెడిసిసిబి బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసి బ్యాంక్ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్యాంక్ సీఈవో సత్యనారాయణ రావు, కెడిసిసిబి డైరెక్టర్ జలగం కిషన్ రావు, జడ్పిటిసి నాగం కుమార్, సింగిల్ విండో చైర్మన్‌లు తిప్పని శ్రీనివాస్, ఏనుగు తిరుపతి రెడ్డి, బండ నర్సయ్య, వైస్ ఎంపిపి అబ్రహం, ఎంపిటిసి పులి రేణుక సత్యం, నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, బత్తుల కమలాకర్, బ్యాంక్ మెనేజర్ అజయ్ కుమార్, సీఈవోలు గంగారెడ్డి, శ్రీవర్ధన్, ఎంపిడిఒ రవీందర్, ఐకెపి ఎపి రజిత, రైతులు పాల్గొన్నారు.



## ఏరియర్స్‌పై ఇన్‌కం టాక్స్ బాదుడితో బాధ పడుతున్న సింగరేణి కార్మికులు


యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి కార్మికులకు పదకొండవ వేజ్‌బోర్డుకు సంబంధించి 23 నెలల ఏరియర్స్ చెల్లింపు ఆదాయం పన్ను 30 నుంచి 33శాతం కార్మికుల నుంచి రికవరీ చేయడం వలన కార్మిక లోకం ఇబ్బందికి గురవుతుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి బ్రాంచి ఇన్‌ఛార్జి కె.రాజారత్నం, బ్రాంచి కార్యదర్శి జిగురు రవీందర్‌లు పేర్కొన్నారు. శుక్రవారం యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎఐటియుసి ఆందోళన కార్యక్రమాలుచేపట్టడం వల్ల నేడు కార్మికులకు ఏరియర్స్ ఒకేసారి చెల్లింపు సంతోషకరమైనప్పటికీని, దాదాపు 23 నెలల బకాయిలు ఒకే ఆర్థిక సంవత్సరంగా పరిగణించడం, వేతనాలు పెరిగినా, ఇన్‌కం టాక్స్ స్లాబ్ రేట్లు పెరగకపోవడం 20శాతం ఉన్న వారికి కూడా అధికంగా కోత విధించడం తదితర విషయాలతో కార్మిక వర్గంలో సందేహాలు రేకెత్తినాయని, దీని వల్ల కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంల నాయకులు ఎల్.ప్రకాష, బి.అన్నారావు, బుర్ర తిరుపతి, ఆవుల రవి కుమార్, బొంత రాజు, అనవేన నర్సయ్య, ఎం.సంపత్‌రెడ్డి, వి.గట్టయ్య, పోగుల రాజేష్ తదితరులున్నారు.



## పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి

చందుర్తి, ప్రభాతవార్త.



త్వరలో జరిగే శాసన సభ ఎన్నికల్లో వేములవాడ నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు విజయానికి నాయకులు, కార్యకర్తలు పట్టుదలతో కృషి చేయాలని మంత్రి కెటిఆర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు అన్నారు. హైదరాబాద్‌లో పార్టీ ముఖ్య నాయకులతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలు విభేదాలు విడనాడి పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని అన్నారు. అలాగే చందుర్తి మండలంలో మిగిలిపోయిన అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బైరగోని లావణ్య రమేష్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, బిఆర్ఎస్ యువజన విభాగం నియోజక వర్గం అధ్యక్షులు ఈర్లపల్లి రాజు, పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, నాయకులు దప్పుల అశోక్, ఎండి.ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## జెఎసి ఆధ్వర్యంలో నేడు వేములవాడ బంద్

వేములవాడ, ప్రభాతవార్త.

జెఎసి ఆధ్వర్యంలో నేడు వేములవాడ బంద్‌కు పిలుపునిచ్చారు. రాజన్న ఆలయ నిధులను కామారెడ్డికి తరలించేందుకు ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ నేపథ్యంలో నిధుల కేటాయింపు ఆపాలని రాజకీయ పార్టీలు కలిసి జెఎసిగా ఏర్పడి బంద్ నిర్ణయం తీసుకున్నారు. కాంగ్రెస్, బిజెపి, అడ్వకేట్‌లు కలిసి శుక్రవారం పట్టణంలోని వ్యాపారులను కలిసి బంద్‌కు సహకరించాలని కోరారు.

## రాజన్నను దర్శించుకున్న టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు దర్శించుకున్నారు. స్వామివారికి మొక్కులు చెల్లించుకొని, గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కళ్యాణ మండపంలో ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సింగల్ విండో చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి తదితరులున్నారు.

## టౌన్ ప్లానర్ అని బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు

వేములవాడ, ప్రభాతవార్త.

టౌన్ ప్లానర్ అని బెదిరించిన వ్యక్తిపై శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశామని సిఐ కరుణాకర్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వేములవాడ బైపాస్ రోడ్డులోని తాజ్ రెస్టారెంట్లోకి వెళ్లి టౌన్ ప్లానర్ అని చెప్పి ఐదు వేల రూపాయలు, బిర్యానీ ఇవ్వాలని బెదిరించాడని అన్నారు. హోటల్ నిర్వహకులు పోలీసులను ఆశ్రయించడంతో నిందితున్ని పట్టుకొని కేసు నమోదు చేశామని తెలిపారు. నిందితుడు సిరిసిల్లకు చెందిన నిఘా పత్రిక విలేకరిగా పని చేస్తున్నట్లు చెప్పారు. అధికారుల పేరిట బెదిరింపులకు పాల్పడితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## చెత్త నుంచి వస్తువులను తయారు చేసే పోటీలలో విద్యార్థులు పాల్గొనాలి

వేములవాడ, ప్రభాతవార్త.

చెత్త నుంచి వస్తువులను తయారు చేసే పోటీలలో విద్యార్థులు పాల్గొనేందుకు మున్సిపల్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మున్సిపల్ అధికారులు తెలిపారు. ఈ నెల 28వ తేదీన రిజిస్ట్రేషన్ చేసుకొని, 30న పోటీలలో వస్తువులను తయారు చేసి ప్రదర్శించాలని తెలిపారు. అనంతరం బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం ఉంటుందని అన్నారు. పోటీల్లో పాల్గొనే వారు 9298257585 నెంబర్‌కు ఫోన్ చేసి, రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

## బ్యాంక్ ప్రారంభోత్సవంలో ఎంపీ ఫొటో లేకపోవడం శోచనీయం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కెడిసిసిబి బ్యాంక్ ప్రారంభోత్సవంలో పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ఫొటో పెట్టకపోవడం సరైన పద్ధతి కాదని బిజెపి మండల అధ్యక్షులు రాకేష్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ఇతర ప్రజాప్రతినిధుల అందరి ఫొటోలు పెట్టి కేవలం ఎంపీ ఫొటో లేకపోవడం శోచనీయమని అన్నారు. అభివృద్ధిలో కలిసి వచ్చినప్పుడు, ఇలాంటి ఏక పక్ష చర్యల వల్ల ప్రజలకు తప్పుడు సంకేతాలు పోతున్నాయని, ఏ కార్యక్రమం జరిగిన పార్టీలకు అతీతంగా ఎంపీ ఫొటో కూడా పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి చిర్రం తిరుపతి, నాయకులు మర్రి రాజు, చిరుత రాకేష్, మర్రి ప్రశాంత్, సిరికొండ తిరుపతి తదితరులున్నారు.

## నేడు యాదవ భవన నిర్మాణానికి శంకుస్థాపన

చిట్యాల, సెప్టెంబర్ 22,ప్రభాతవార్త:

చిట్యాల పట్టణంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నిధుల నుండి నిర్మించనున్న యాదవ భవనానికి శనివారం శంకుస్థాపన చేయనున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మార్కెట్ కమిటి చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు.

# అంగన్‌వాడీ సమ్మెపై ప్రభుత్వం అసత్య ప్రచారాలు మానుకోవాలి

## సిఐటియు నాయకుడు బూడిద గణేష్

మంథని - ప్రభాతవార్త

అంగన్‌వాడీ ఉద్యోగులు వారి న్యాయమైన సమస్యల సాధనకోసం సమ్మె చేస్తుంటే వారిపైన ప్రభుత్వం అ సత్య ప్రచారాలు చేస్తు వారిని మానసికంగా వేదిస్తుందని సిఐటియు నాయకులు బూడిద గణేష్ ఆరోపించారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయం ఎదురుగా అంగన్‌వాడీ ఉద్యోగులు వర్షంలో గొడుగులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ సమ్మెపైన రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్ అసత్య ప్రచారం చేయటం అన్యాయమన్నారు. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలన్నారు. అదేవిధంగా వారికి కావల్సిన అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రమంత్రి సత్యవతి రాథోడ్ ఇతర రాష్ట్రాల కన్నా తెలంగాణలో అంగన్‌వాడీలకు ఎక్కువగా జీతాలు ఇస్తున్నామని అసత్య ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. పాండిచ్చేరి, తమిళనాడులో తెలంగాణ కన్నా ఎక్కువగా అంగన్‌వాడీలకు జీతాలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా కేరళలో అంగన్‌వాడీలకు ప్రత్యేకమైన వెల్ఫేర్ బోర్డు ఉందన్నారు. వారికి పండుగల బోనస్, రిటైర్మెంట్ బెనిఫిట్స్



అందిస్తున్నారని అదేవిధంగా కర్నాటకలో, మహారాష్ట్రలో రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ. 4లక్షలు చెల్లిస్తున్నారని వీటి గురించి మంత్రి సత్యవతి రాథోడ్ తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీ నాయకత్వాన్ని వెంటనే చర్చలకు పిలువాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షురాలు సులోచన, కార్యదర్శి శోభకృష్ణమూర్తి, హరిత, సుగుణ,, రాజ్యలక్ష్మి, బాగ్య, శారద త తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుని మండపాల వద్ద కుంకుమ పూజ, కార్యక్రమాలు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో వినాయకుడిని మండపాల వద్ద శుక్రవారం కుంకుమ పూజలు, మహాలక్ష్మి పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఓదెల శివాలయం వద్ద ఉన్న వినాయకుని మండపం వద్ద కుంకుమ పూజలు నిర్వహించిన మహిళలు అదే విధంగా ఆర్టిజన్ కాలనీలో గణపతి మండపం వద్ద కుంకుమ పూజలు నిర్వహించి సతి సమేతంగా ఆయురారోగ్యాలతో పాడి పంటలతో సుఖసంతోషాలతో, ప్రజలందరూ ఉండాలని దీవించాలని స్వామివారిని కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆర్టిజన్ కాలనీలో



అన్నదాన కార్యక్రమాన్ని బ్రాహ్మణపల్లి మొగిలయ్య జ్ఞాపకార్థంగా వారి కుమారులు రవీంద్ర చారి, అనిల్ కుమార్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగపురి రవి, సూత్రాల శ్రీనివాస్, శ్రీపతి మహేష్, కోటగిరి స్వామి, అప్పని తిరుపతి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి గృహ లక్ష్మి పథకం వర్తింపజేయాలి

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో అర్హులైన నిరుపేదలను గుర్తించి గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలని అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీకి సర్పంచ్ సముద్రాల రమేష్ శుక్రవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఖమ్మంపల్లి పంచాయతీ పరిధిలోని చాలా మంది ఎలాంటి గృహాలు లేని నిరుపేదలు ఉన్నారని, గృహ లక్ష్మి పథకం ద్వారా ఇళ్లు లేని నిరుపేదలు గృహలక్ష్మి పథకం ద్వారా లబ్ధి పొంది గుడిసెలు లేని గ్రామాలుగా చూడాలని పథకం అమలు చేశారని తెలిపారు. అయితే ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా గృహలక్ష్మి పథకం పక్కదారి పట్టకుండా, రాజకీయ నాయకుల ఒత్తిడి మేరకు కాకుండా మండల స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో పూర్తిగా విచారణ చేసి, నిజమైన లబ్ధిదారులకు పథకం ద్వారా ఎంపిక చేసేందుకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

# అక్రమ టేకు కలప పట్టివేత

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం సనుగుల గ్రామ శివారులో అక్రమంగా నిల్వ ఉంచిన టేకు కలపను అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామానికి చెందిన కొంత మంది అక్రమంగా టేకు కలప నరికి విక్రయించేందుకు సిద్ధంగా ఉంచగా, గ్రామస్తులు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో టేకు కలపను పట్టుకొని మల్యాలకు తరలించారు. కొంత మంది స్మగ్లర్లు ప్రతి రోజూ టేకు కలపను నరికి స్థానిక వడ్రంగులకు విక్రయించడం పనిగా పెట్టుకున్నారు. ఇప్పటికైనా అడవులను రక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.


# అక్రమ టేకు కలప పట్టివేత

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం సనుగుల గ్రామ శివారులో అక్రమంగా నిల్వ ఉంచిన టేకు కలపను అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామానికి చెందిన కొంత మంది అక్రమంగా టేకు కలప నరికి విక్రయించేందుకు సిద్ధంగా ఉంచగా, గ్రామస్తులు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో టేకు కలపను పట్టుకొని మల్యాలకు తరలించారు. కొంత మంది స్మగ్లర్లు ప్రతి రోజూ టేకు కలపను నరికి స్థానిక వడ్రంగులకు విక్రయించడం పనిగా పెట్టుకున్నారు. ఇప్పటికైనా అడవులను రక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.


# సేవలను కొనియాడుతూ సన్మానం

ముత్తారం, ప్రభాతవార్త.



సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతున్న క్రమంలో అందిస్తున్న ముత్తారం మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు, హోమియో వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి అందిస్తున్న వైద్య సేవలకు గాను ముత్తారం మండలం హరిపురం గ్రామ సర్పంచ్ సంపత్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి శాలువా కప్పి, పూలమాలలు వేసి వారి సేవల పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# హరిపురంలో మెగా హెల్త్ క్యాంప్

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం హరిపురం గ్రామంలో సర్పంచ్ సంపత్ రావు సూచనల మేరకు మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు, హోమియో వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి ఆధ్వర్యంలో శుక్రవారం మెగా హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 98 మందికి వైద్య పరీక్షలు చేశారు. జబ్బుతో బాధ పడుతున్న కొందరి నుంచి బ్లెడ్ శాంపిల్స్ సేకరించి, ల్యాబ్‌కు పంపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి దీప్తి, హెచ్ఇఒ నర్సింహా రెడ్డి, పిహెచ్ఎన్ లలిత, సూపర్ వైజర్ వీరేష్, పశుల శ్రీనివాస్, ఎఎన్ఎంలు రమా, కళావతి, ఆశాలు రాజేశ్వరీ, రజిత, శశి తదితరులున్నారు.



# మంథని వార్త

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి బియ్యం పంపిణీ

మంథని రూరల్ - ప్రభాతవార్త



మండలంలోని బిట్టుపల్లి గ్రామానికి చెందిన రాచకొండ రాజయ్య, కొయ్యల పెద్ద రాజయ్య ఇటీవల మృతిచెందగా వారికుటుంబానికి మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు శుక్రవారం బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, వర్కింగ్ ప్రసిడెంట్ బూడిద శంకర్, సింగిల్ విండోడైరక్టర్ రావికంటి సతీష్, బిసిసెల్ మండల అధ్యక్షుడు ఐలి శ్రీనివాస్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, గ్రామ శాఖ అధ్యక్షుడు పుల్ల రవి,మాజీ సర్పంచ్ దొరగొర్ల శ్రీనివాస్, నాయకులు కొయ్యల దేవేందర్, అక్కపాక సదయ్య, అడ్డూరి సమ్మయ్య, వేల్పుల శ్రీనివాస్, పోగుల సాగర్, మహేందర్, అలీంఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగులకు క్వార్టర్స్ కేటాయింపు కొరకు కౌన్సిలింగ్

రామగిరి-ప్రభాతవార్త

జీఎం ఆర్జీ3 ఎన్.సుధాకర్ రావు ఆదేశాల మేరకు రామగుండం3,అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలో విధులు నిర్వహిస్తున్న



ఉద్యోగులకు సెంటినరీకాలనీలో గల క్వార్టర్స్ కొరకు శుక్రవారం సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్స్ కేటాయింపు కొరకు కౌన్సిలింగ్ నిర్వహించారు.మొత్తం 162 క్వార్టర్స్ ఖాళీ ఉండగా,ఫ్రెష్ అలాట్మెంట్,చేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కొరకు 80 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా 17 మంది ఉద్యోగులు హాజరై 15 మంది క్వార్టర్స్ ను ఎంపిక చేశారు.వారికి త్వరలోనే అలాట్మెంట్ లెటర్స్ ఇస్తామని ఎస్ఓటుజిఎం ఆర్జీ3 జి.రఘుపతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు,కార్మికులు పాల్గొన్నారు.

# షుగర్,బీపీ ఉచిత పరీక్షలు నిర్వహించిన లయన్స్ క్లబ్

రామగిరి-ప్రభాతవార్త

మండలంలోని సెంటినరీకాలనీలో శుక్రవారం ఉదయం 6 గంటల నుండి పరిసర ప్రాంత ప్రజలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో షుగర్,బీపీ ఉచిత పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పిఎస్టి కో ఆర్డినేటర్ మొహరం బద్రిష్,రీజనల్ ఛైర్మన్ డాక్టర్ ఒట్ల అశోక్ కుమార్ పాల్గొని వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు చాలా గొప్పవని అన్నారు.అనంతరం వారు షుగర్,బీపీ మిషన్స్ ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# యాష్ టిప్పర్ ఓనర్ల, క్లీనర్ల పొట్టగొట్టదు

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం ప్రాంతంలో యాష్ టిప్పర్ ఓనర్ల, క్లీనర్ల పొట్టగొట్టవద్దని లారీ అండ్ యాష్ టిప్పర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సంపంగి శ్రీనివాస్, కస్తూరి సుమన్ కోరారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్టీపీసీ నుంచి వివిధ ప్రాంతాలకు బూడిద రవాణా చేస్తున్నామని, 15 రోజుల నుంచి ఇద్దరు కాంట్రాక్టర్లు తమకు టెండర్ వచ్చిందని, బూడిదను రవాణా చేయనీయడం లేదని, సొంత లారీల ద్వారా బూడిదను రవాణా చేస్తున్నారని అన్నారు. స్థానిక లారీలు, టిప్పర్లను కాదని బయటి లారీల ద్వారా బూడిద రవాణా ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఇద్దరు కాంట్రాక్టర్లకు బూడిద మాత్రమే టెండర్ వచ్చిందని, రవాణా కాదని అన్నారు. బూడిద రవాణాపై ఆధారపడి సుమారు 300 మంది జీవనం కొనసాగిస్తున్నారని, ఇద్దరు కాంట్రాక్టర్లు తమ స్వార్థం కోసం వందలాది కుటుంబాల జీవనోపాధికి అడ్డుగా నిలవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ విషయంపై పలు మార్లు పోలీస్ కమీషనర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి ప్రయోజనం కలగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పలుకుబడితో ఇద్దరు కాంట్రాక్టర్లు తమకు జీవనోపాధి లేకుండా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై



స్థానిక అధికారులు చొరవ తీసుకొని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై తాము దశల వారీ ఆందోళనలు చేపడతామని, న్యాయం జరిగే వరకు లారీల ద్వారా బూడిదను రవాణా చేస్తే అడ్డుకొని తీరుతామని తెల్పి చెప్పారు. అవసరమైతే మంత్రి కెటిఆర్ దృష్టికి తీసుకెళ్తామని వారు హెచ్చరించారు. సమావేశంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గుండు రాజు, నాయకులు శివరాత్రి గంగాధర్, వడ్లకొండ సతీష్, జె.కొమురయ్య, ఆకుల సాయి కుమార్, సంపంగి వెంకట్, బడికెల శ్యాం, గంగాధర్, శ్రావణ్ తదితరులున్నారు.

## వేగంగా ఫ్లైఓవర్ నిర్మాణం పనులు

పాలకుర్తి, ప్రభాతవార్త.

రాజీవ్ రహదారి బసంతనగర్ ఫ్లైఓవర్ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చొరవతో పనులు తుది దశకు చేరుకుంటున్నాయి. గత కొన్ని సంవత్సరాల నుంచి రైల్వే శాఖ అనుమతుల విషయంలో జాప్యం జరగడంతో ఎమ్మెల్యే కోరుకంటి చందర్ రైల్వే అధికారులను సంప్రదించి, సహకరించాలని కోరడం జరిగింది. దీంతో సుదీర్ఘ కాలంగా అందరూ ఎదురు చూస్తున్న ఫ్లైఓవర్ నిర్మాణ పనులు తుది దశకు వచ్చాయి. ఇందులో భాగంగా శుక్రవారం ఫ్లైఓవర్ నిర్మాణం పనులకు సంబంధించి ప్రధానమైనటువంటి పనులు ప్రారంభం అయ్యాయి. ఫ్లైఓవర్‌పై వేసే స్లాబ్‌కు సంబంధించి పనులను రైల్వే అధికారులు శుక్రవారం దగ్గరుండి పర్యవేక్షించారు. మూడు రోజుల పాటు ఈ ఫ్లైఓవర్‌కు సంబంధించిన పై కప్పు నిర్మాణ పనులు జరుగనున్నాయి. ఇందుకు సంబంధించి రైల్వే శాఖ ఉదయం 2.30గంటలు, సాయంత్రం 2.30గంటల సమయాన్ని బ్రిడ్జి నిర్మాణం కోసం కేటాయించింది. దీంతో నిర్మాణ పనులు త్వరితగతిన



జరుగుతున్నాయి. ఫ్లైఓవర్ నిర్మాణంతో రాజీవ్ రహదారిపై రాకపోకలకు అడ్డంకులు తొలగిపోనున్నాయి. గత కొన్ని రోజుల నుంచి ఈ ప్రాంతంలో ప్రమాదాలు జరగడంతో అటు పోలీసులు, ఇటు ఆర్అండ్‌బి ఈ ప్రాంతాన్ని డేంజర్ జోన్‌గా పేర్కొంది. కానీ ఈ నిర్మాణ పనులు తుది దశకు చేరుకోవడం అందరూ సంతోష పడుతున్నారు. ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రత్యేక చొరవ తీసుకొని నిర్మాణం వేగవంతం చేయడంతో ఈ ప్రాంత ప్రజలతోపాటు రాజీవ్ రహదారిపై రాకపోకలు సాగించే వాహనదారులందరిలో సంతోషం వ్యక్తం అవుతుంది.

## ఎమ్మెల్యే చొరవతో నిధుల మళ్లింపు నిలుపుదల

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ రాజన్న ఆలయం నుంచి ఐదు కోట్లు కామారెడ్డికి తరలించే జీవోను ఎమ్మెల్యే చిన్నమయ్య రమేష్‌బాబు చొరవతో ప్రభుత్వం నిలుపుదల చేసింది. ఇదే విషయమై పట్టణంలోని ప్రతిపక్షాల ఆందోళనలు, బంద్‌కు పిలుపునివ్వడంతో ఎమ్మెల్యే రమేష్‌బాబు సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే దేవాదాయ అధికారులకు మంత్రి కెటిఆర్ ఫోన్ చేసి జీవోను నిలిపివేయాలని ఆదేశించారు. దీంతో నిధుల మళ్లింపు జీవో నిలిచిపోయింది. **దేవస్థానం అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం...**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి కట్టుబడి



ఉన్నామని ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. 67 కోట్లతో బద్ది పోచమ్మ ఆలయం, బండ్ సుందరీకరణ, దేవాలయం నిర్మాణాలు ఏ విధంగా గుడి చెరువు ధర్మగుండం, పట్టణ రోడ్లకు 190 కోట్లు ఖర్చు చేశామని, త్వరలోనే సిఎం కెసిఆర్ సమగ్రమైన ప్రణాళిక నిధులపై ప్రకటన ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# రాష్ట్రంలో మున్సిపాలిటీల అభివృద్దే సిఎం కెసిఆర్ లక్ష్యం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

రాష్ట్రంలో మున్సిపాలిటీల అభివృద్ధికి సిఎం కెసిఆర్ ప్రత్యేక దృష్టి పెట్టారని ఎమ్మెల్సీ ఎల్.రమణ పేర్కొన్నారు.జగిత్యాల పురపాలక సంఘం కార్యాలయంలో ఇంచార్జీ మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన జగిత్యాల మున్సిపల్ అత్యవసర సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్,ఎమ్మెల్సీ ఎల్.రమణ.పట్టణంలో కలిపిన విలీన గ్రామాలకు సంబంధించి మహిళా సంఘాల రుణాలు,పావలా వడ్డీ చెల్లింపులో ఆలస్యం అవుతున్నాయని,అలాగే ఆసరా కళ్యాణలక్ష్మి వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు విషయంలోనూ సమస్యలు తలెత్తుతున్నాయని,వాటిని వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలకు విలీన గ్రామాల మున్సిపల్ కౌన్సిలర్లు వినతిపత్రాన్ని అందజేశారు.అనంతరం ఎమ్మెల్సీ ఎల్.రమణ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో యావర్ రోడ్డులో విస్తరణకు టిడిఆర్ వల్ల కలిగే ప్రయోజనాలను అధికారులు ప్రజలకు,యజమానులకు అవగాహన కల్పించి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.దేశ చరిత్రలోనే ఎక్కడ లేని విధంగా ఈ టిడిఆర్‌ను జగిత్యాలతో పాటు హైదరాబాద్‌లో విక్రయించుకునే అవకాశం కల్పించబడిందని రోడ్డు విస్తరణలో నష్టపోతున్న వారికి అవగాహన కల్పించాలని సూచించారు.ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ కోసం హరితహారం కార్యక్రమాన్ని చేపట్టిందని ఇందుకోసం బడ్జెట్లో 10 శాతం నిధులను కూడా హరితహారంకు కేటాయించిందని పేర్కొన్నారు.హరితహారం కార్యక్రమంలో భాగంగా కో ఆర్డినేటర్లను వెంటనే నియమించి హరితహారం కార్యక్రమం సజావుగా సాగే విధంగా చూడాలన్నారు.అలాగే పట్టణంలోని అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలని,బిల్లుల విషయంలో ఆలస్యం చేయవద్దని సూచించారు.అలాగే నూకపల్లి డబుల్ బెడ్‌రూం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ అనిల్,డిఈ రాజేశ్వర్,కౌన్సిలర్‌లు,కో ఆప్షన్ సభ్యులు,మున్సిపల్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త

## రాజన్న ఆలయంలో టెండర్లు

వేములవాడ, ప్రభాతవార్త.

రాజన్న ఆలయంలో దుకాణ సముదాయాలు, భక్తులు భద్రపరుచుకొని లాఖరులకు రెండు సంవత్సరాలకు గాను శుక్రవారం టెండర్లు నిర్వహించారు. సెల్‌ఫోన్లు, సామాన్లు భద్ర పరుచుకోవడానికి రాజేష్ అనే వ్యక్తి 64,66,666, శంకరాపురంలోని 26వ నెంబర్ దుకాణానికి లలిత 1,86,000, 31వ నెంబర్ దుకాణానికి శ్రీనివాస్ 1,61,000, సంస్కృత పాఠశాలలోని 9వ నెంబర్ దుకాణానికి సత్యనారాయణ రెండు లక్షల పది వేలు, కరీంనగర్‌లోని రాజన్న ఆలయానికి సంబంధించిన 22వ నెంబర్ దుకాణానికి శ్రీనివాస్ 2,61,000లకు టెండర్లు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## వర్కర్స్ కాలనీలో కుంకుమ పూజలు

పాలకుర్తి, ప్రభాతవార్త.



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బసంతనగర్ వర్కర్స్ కాలనీలో శుక్రవారం కుంకుమ పూజలు జరిగాయి. కాలనీకి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో ఈ కుంకుమ పూజలకు హాజరయ్యారు. గణేష్ ఉత్సవాల నిర్వహకులు తోడేటి రవి కుమార్ పర్యవేక్షణలో జరిగాయి. కేశోరాం గుర్తింపు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి దాడి మహేష్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవ్వడంతోపాటు పూజలు విజయవంతం కోసం సహకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గొల్లేజుల సదానందంతోపాటు పలువురు పాల్గొన్నారు.

## బివై నగర్‌లో మహా అన్నదానం...

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

సిరిసిల్ల పట్టణంలోని బివై నగర్ మారుతి చౌరస్తా వద్ద క్ష అంజనీపుత్ర ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు, పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ ఉపేందర్, పట్టణ బిజెపి నాయకులు లగిశెట్టి శ్రీనివాస్, అన్నల్‌దాస్ వేణు, హిందు సాంస్కృతిక సమితి అధ్యక్షుడు పత్తిపాక సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం



పెన్‌పహాడ్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:

అన్నదానం మహాదానమని సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు, బీఆర్ఎస్ మండల నాయకులు ఆర్తి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మం డల పరిధిలోని దూపహాడ్ గ్రా మం లోని సంతోష్ నగర్‌లో ఏర్పాటు చేసి న గణపతి విగ్రహం వద్ద నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో ప్రతి ఒక్కరు భక్తి భావం కలిగి ఉండాలని తెలిపారు. సుమారు 700 మందికి అన్నదానాన్ని అందించారు.

# ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల లక్ష్యాలను పకడ్బందీగా చేపట్టాలి






- అదనపు జిల్లా కలెక్టర్ బిఎస్ లత

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల లక్ష్యాలను పకడ్బంధీగా చేపట్టాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా అధికారుల సముదాయల భవనంలోని సమావేశ మందిరంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలైన రైతుబంధు, రైతుభీమా, రుణమాఫీ, దళితబంధు, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, సిఎం రిలీఫ్ ఫండ్, తదితర అంశాలపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీ లబ్దిదారు వివరాలను వారికి ఇప్పటి వరకు మంజూరైన నగదుకు సంబంధించిన వివరాల నివేదికను తమకు సమర్పించాలని ఆమె తెలిపారు.మత్స్య శాఖ ద్వారా ఇంత వరకు అర్హులైన లబ్ధిదారులకు 2014 నుండి 2023 వరకు ఏమేమి బెనిఫిట్స్ ఇచ్చారు,లబ్ధిదారులకు అందించిన ఆర్థిక సహాయం వివరాలు రెండు రోజుల్లోగా తమకు రిపోర్టు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలో మౌళిక వసతుల కల్పన గురించి, గ్రామ పంచాయతీ భవనాలు, రోడ్లు, మురికి కాల్వలు,మొదలగు వంటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.గ్రామ పంచాయతీ స్థాయిలో ప్రగతి నివేదికలు తయారు చేయుటకు గాను,వివిధ అభివృద్ధి పథకాల క్రింద మంజూరు అయిన నిధులు,లబ్దిదారుల పూర్తి సమాచారం 2 రోజులలో సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వి.పూర్ణచంద్రరావు,రెవిన్యూ డివిజన్ అధికారులు,వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 1న గోదావరిఖనికి మంత్రి కెటిఆర్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** అక్టోబర్ 1న గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతానికి మంత్రి కెటిఆర్ రానున్నారని తెలిసింది. ఈ సందర్భంగా ఆయన అధికారిక కార్యక్రమాలలో పాల్గొంటారని, అదేవిధంగాపార్టీలో ముఖ్యుల చేరిక కార్యక్రమంలో పాల్గొని పార్టీలోకి ఆహ్వానించనున్నారని తెలిసింది. అయితే దీనిపై ఇంకా అధికారికంగా వివరాలు తెలియాల్సి ఉంది.

# స్వప్నికను అభినందించిన మంత్రి గంగుల



**కరీంనగర్ ప్రభాతవార్త:** పవర్ లిఫ్టింగ్‌లో అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న క్రీడాకారిణిని రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ అభినందించారు. ఈ మేరకు నగరంలోని మీసేవ కార్యాలయంలో క్రీడాకారిణి విరించి స్వప్నికను శాలువాతో సత్కరించారు. అనంతరం తాను సాధించిన మెడల్స్ మంత్రికి చూపించారు. ఏషియన్ పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో యూఏఈలోని షార్జాలో నిర్వహించిన పోటీల్లో 16 దేశాలకు చెందిన క్రీడాకారులు పాల్గొనగా ఇండియా నుండి ప్రాతినిధ్యం వహించిన స్వప్నిక అత్యుత్తమ ప్రతిభతో బంగారు పతకం సాధించింది. కోచ్ రాజేందర్ సమక్షంలో తన సంపూర్ణ శిక్షణ కొనసాగుతుందని తల్లిదండ్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ సునీల్‌రావు, నగర బీఆర్ఎస్ అధ్యక్షులు చల్లా హరిశంకర్, నందెల్లి మహిపాల్, కోచ్ రాజేందర్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్ల పై ప్రత్యేక నిఘా

- ఫిర్యాదుదారులతో మర్యాదగా ఉండాలి - బ్లూకోల్ట్స్, పెట్రోల్ కారు సబ్బంది గస్తీ నిర్వహించాలి
- విధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలి - కోనరావుపేట పోలీస్‌స్టేషన్ ఆకస్మిక తనిఖీ
- ఎస్పీ అఖిల్ మహాజన్



**కోనరావుపేట,ప్రభాతవార్త:** రౌడీ షీటర్ల కదలికల పై ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా ఉంచాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశించారు. శుక్రవారం కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ అఖిల్ మహాజన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట సిబ్బంది ఎంత మంది విధులు నిర్వహిస్తున్నారని, ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారనీ, మెయింటెన్ చేసే రిసెప్షన్, జీడీ ఎంట్రీతో పాటు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ రానున్న ఎన్నికల నేపథ్యంతో పాటు పండుగుల దృష్ట్యా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. విలేజీ పోలీస్ అధికారులు, వారికి కేటాయించిన గ్రామాల సమగ్ర సమాచారం కల్గి ఉండాలన్నారు. స్టేషన్ పరిధిలో పాత నేరస్తులు, సస్పెక్ట్‌లు, రౌడి షీటర్ల పై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. బ్లూ కోల్ట్స్, పెట్రోల్ కార్ సిబ్బంది నిరంతరం గస్తీ నిర్వహించాలన్నారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారించాలనీ, ప్రజలకు పోలీస్‌ల పై ఉన్న నమ్మకాన్ని మరింతా పెరిగేలా విధులు నిర్వహించాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్య పరిష్కారంలో పోలీస్‌లు ముందుండాలన్నారు. స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వాటిని నివారించేందుకు ప్రతి నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి, కేసులు నమోదు చేయాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్‌లకు ప్రజలు సహకరించాలన్నారు.పోలీస్ వ్యవస్థ పై మరింత ప్రజల్లో నమ్మకం కలిగేలా విధులు నిర్వహించాలని, విధుల పట్ల ఎవరూ నిర్లక్ష్యం చేసిన శాఖపరంగా చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట ఎస్సై అంజనేయులు, ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

# ఆకట్టుకుంటున్న వెరైటీ గణనాథులు

- కొంగొత్త సెట్టింగ్‌లు, సందేశాత్మక విగ్రహాలు
- వైభవంగా కొనసాగుతున్న నవరాత్రోత్సవాలు - భక్తులతో కోలాహలంగా వీధులు









**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** వినాయక నవరాత్రోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి.జగిత్యాల పట్టణంలో వీధివీధినా భక్తుల కోలాహలం నడుమ గణనాథులు కొలువుదీరగా విభిన్న రూపాల్లో ఉన్న వినాయకులు ఆకట్టుకున్నాయి.శ్రీభక్త మార్కాండేయ దేవాలయంలో విఘ్నేశ్వరుడు రూపంలో,మణికంఠ స్వామి తిలకధారణ చేస్తున్న దృశ్యం మరోచోట శివుని రూపంలో చెట్టుపై కందేలుతో ఆడుతున్న విఘ్నేశ్వరుడు చూపరులను ఆకట్టుకున్నాయి. ఒక్కోచోట ఒక్కో రకమైన సెట్టింగ్‌తో మండపాలను డెకొరేట్ చేసి ఏర్పాటు చేసిన వెరైటీ విగ్రహాలు చూడముచ్చటగా ఉన్నాయి.జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉన్న తీరొక్క గణనాథులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.పట్టణంలోని మార్కెట్ బ్యాక్ సైడ్ విశ్వశ్రీ యూత్ ఆధ్వర్యంలో ఉడిపి శ్రీకృష్ణ రూపంలో గణపతి కర్ణాటక రాష్ట్రంలో ఉడిపి అనే ప్రాంతంలో 13వ శతాబ్దానికి చెందిన ప్రసిద్ధ శ్రీకృష్ణ దేవాలయం ఉంది అదే దేవాలయం సెట్టింగు ఏర్పాటు చేసి భక్తులను ఆకట్టుకుంది.అలాగే ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్-3 సెట్టింగ్‌లో కొలువుదీరిన గణపతి, మేఘాల్లో నక్షత్రాల నడుమ మెరిసిపోతున్న బాలగణపతి ఏర్పాటు చేశారు. వివిధ రూపాల్లో వినాయక ప్రతిమను ఏర్పాటు చేసి,భక్తి ప్రాధాన్యాన్ని తెలియజేస్తున్న వినాయకుడి విగ్రహాలు ఆలోచింపజేశాయి. నిండైన రూపం, రకరకాల రంగుల విగ్రహాలే గాక ప్రజలకు సందేశాన్నిచ్చే వినాయకులను నెలకొల్పడంతో భక్తులు ఆసక్తిగా తిలకిస్తున్నారు.

# ఢీ కొట్టి పారిపోయిన వాహనాన్ని పట్టుకున్న పోలీసులు

- సిసి ఫుటేజ్ ఆధారంగా నిందితుడి అరెస్టు : ఏసిపి
- సిఐ, ఎస్ఐ పోలీసులను అభినందించిన సిపి, ఏసిపి
- ఢీ కొట్టిన వాహనదారులు పారిపోతే కఠిన చర్యలు

**శంకరపట్నం, ప్రభాత వార్త:** గొర్రెల కాపరి మల్యాల శ్రీనివాస్ ను కొత్తగట్టు శివారులో రహదారిపై ఢీ కొట్టి అక్కడికక్కడే మృతి చెందడానికి కారణమైన వాహనదారున్ని వాహనాన్ని కేశవపట్నం పోలీసులు సిసి ఫుటేజ్ ఆధారంగా నిందితుడిని పట్టుకుని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు హుజురాబాద్ ఏసిపి ఎల్. జీవన్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా కేశవపట్నం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసిపి ఎల్. జీవన్ రెడ్డి పూర్తి వివరాలను వెల్లడించారు. ఈనెల 16 తేది ఉదయం కొత్తగట్టు గ్రామానికి చెందిన మల్యాల శ్రీనివాస్ అనే గొర్రెల కాపరి పనిలో భాగంగా గొల్లపల్లెకు వస్తుండగా జాతీయ రహదారిపై హుజురాబాద్ వైపు నుండి ఓ గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి తన భర్త మృతి చెందినట్లు శ్రీనివాస్ భార్య, మల్యాల వనిత ఫిర్యాదు మేరకు కేశవపట్నం ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి కేసు నమోదు చేయగా హుజురాబాద్ రూరల్ సిఐ బుర్ర సంతోష్ కుమార్, కేశవపట్నం ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి, కరీంనగర్ సిపి ఎల్. సుబ్బారాయుడు ఆదేశం మేరకు దర్యాప్తు ను ప్రారంభించారని, గత ఆరు రోజుల నుండి హుజురాబాద్ రూరల్ సిఐ సంతోష్ కుమార్, ఎస్ఐ లక్ష్మారెడ్డి, పోలీసులు దర్యాప్తు నిర్వహిస్తూ జాతీయ రహదారిపైన ఉన్న సిసి ఫుటేజీని పరిశీలించగా మల్యాల శ్రీనివాస్ ను మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మందమర్రి మండలం, పులిమడుగు గ్రామానికి చెందిన అజ్మీర కళ్యాణ్ అనే వ్యక్తికి చెందిన మహేంద్ర ట్రాలీ ఢీ కొట్టినట్లు పోలీస్ దర్యాప్తులో వెల్లడైందని పేర్కొన్నారు. మృతి చెందిన శ్రీనివాస్ కు భార్య, ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారని, వాహనదారులు రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరిగితే పారిపోకుండా పోలీసులకు 108 వాహన సిబ్బందికి సమాచారం అందించి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడాలని ఆదేశించారు. వాహనదారులు పారిపోతే చట్ట ప్రకారం కఠిన కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని, రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తులు ప్రత్యక్ష సాక్షులు వాహనదారులు, గ్రామస్తులు క్షతగాత్రులకు ప్రథమ చికిత్సలు అందించి ఆసుపత్రికి తరలిస్తే పోలీసులు వారికి అండగా ఉంటారని వెల్లడించారు. కరీంనగర్ సిపి ఎల్. సుబ్బారాయుడు ఆరు రోజుల్లో రోడ్డు ప్రమాదం ఘటనను చేధించిన హుజురాబాద్ సిఐ బుర్ర సంతోష్ కుమార్, కేశవపట్నం పాకాల లక్ష్మారెడ్డి, పోలీసులను అభినందించి ప్రోత్సాహక బహుమతులు కూడా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో హుజురాబాద్ రూరల్ సిఐ బుర్ర సంతోష్ కుమార్, కేశవపట్నం ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి, పి. మల్లారెడ్డి, పోలీసులు రాంబాబు, రమేష్, హోంగార్డ్ రవి తదితరులు పాల్గొన్నారు.

